रजिस्ट्री सं डी २२१
Registered No. D. 221
రిజిస్ట్రీ సంఖ్య డి. 221

Price Rs. 5.00 Paise.
మూల్యము రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ
भाग XVI अनुभाग I
Part XVI Section I
భాగము XVI అనుభాగము 1
प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారముద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं ३ | नई दिल्ली | बुधवार | १४ अगष्ट, १९९१ | २३ स्रवन, १९१३ शका | खंड ६ |
| No. 3 | New Delhi | Wednesday | 14th August 1991 | 23 Sravan 1913 saka | Vol. 6 |
| సంఖ్య 3 | న్యూఢిల్లీ | బుధవారము | 14 ఆగష్టు 1991 | 23 శ్రావణ, 1913 శక | సంపుటము 6 |

## MINISTRY OF LAW AND JUSTICE
## LEGISLATIVE DEPARTMENT

New Delhi, 17th April, 1990/27 Chaitra 1912 Saka

The Translations in Telugu of the following, namely :-

(1) The Telegraph Wires (unlawful possession) Act, 1950 (Act 74 of 1950), (2) The Indian Easements Act, 1882 (Act 5 of 1882), (3) The Consumer Protection Act, 1986 (Act 68 of 1986) and (4) The Limitation Act, 1963 (Act 36

of 1963) are hereby published under the authority of the president and shall be deemed to be the authoritative Texts thereof in Telugu under clause (a) of section 2 of the Authoritative Texts (Central laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

### (శాసన నిర్మాణ విభాగము)

న్యూఢిల్లీ, 17 ఏప్రియల్, 1990/27 చైత్ర 1912 శక :

ఈ క్రింది చట్టములు, అనగా :-

(1) ది టెలిగ్రాఫ్ వైర్స్ (అన్ లాఫుల్ పొజెషన్) యాక్టు, 1950 (1950 లోని 74వ చట్టము), (2) ది ఇండియన్ ఈజ్‌మెంట్స్ యాక్టు, 1882 (1882 లోని 5వ చట్టము), (3) ది కన్స్యూమర్. ప్రొటెక్షన్ యాక్టు 1986 (1986 లోని 68వ చట్టము) మరియు (4) ది లిమిటెషన్ యాక్టు, 1963 (1963 లోని 36వ చట్టము) ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందు మూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదము లోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠము లైనట్లు భావించవలెను.

B

# కాలపరిమితి చట్టము, 1963.

## (1963 లోని 36వ చట్టము)

(5 అక్టోబరు, 1963)

దావాలకును, తదితర చర్యలకును కాలపరిమితిని ఏర్పరచునట్టియు, అందుకు సంబంధించిన ప్రయోజనములను గురించినట్టియు శాసనమును ఏకీకరించి, సవరించుట కైన చట్టము.

భారత గణరాజ్యము యొక్క పదునాల్గవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

## భాగము 1.

## ప్రారంభిక.

1. (1) ఈ చట్టమును కాలపరిమితి చట్టము, 1963 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది జమ్మూ-కాశ్మీరు రాజ్యము మినహా యావద్భారత దేశమునకు విస్తరించును.

(3) ఇది, కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2. ఈ చట్టములో, సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,- నిర్వచనములు.

(ఏ) "దరఖాస్తుదారు" అను పదపరిధిలో ఈ క్రింది వ్యక్తులు చేరియుందురు:-

(i) అర్జీదారు;

(ii) దరఖాస్తు పెట్టుకొనుటకైన తన హక్కును దరఖాస్తుదారు ఎవరి నుండి లేక ఎవరి ద్వారా పొందునో అట్టి ఎవరేని వ్యక్తి;

(iii) ఎవరి సంపదకు దరఖాస్తుదారు నిర్వాహకుడుగ, వ్యవహారకుడుగా లేక ఇతర ప్రతినిధిగ వ్యవహరించుచున్నాడో అట్టి ఎవరేని వ్యక్తి;

(బీ) "దరఖాస్తు" అను పదపరిధిలో అర్జీ చేరియుండును;

(సీ) "వినిమయపత్రము" అను పదపరిధిలో హుండీ మరియు చెక్కు చేరియుండును;

(డీ) "బాండు" అను పదపరిధిలో ఏ పత్రము ద్వారా ఒక వ్యక్తి మరొక వ్యక్తికి డబ్బు చెల్లించు బాధ్యత వహించి ఒక నిర్దిష్ట కార్యము నిర్వర్తింపబడునెడల లేక సందర్భానుసారముగ నిర్వర్తింపబడనియెడల తాను వహించిన బాధ్యత తనకు వుండదను షరతు విధించునో అట్టి ఏదేని పత్రము చేరియుండును;

(ఈ) "ప్రతివాది" అను పదపరిధిలో ఈ క్రింది వారు చేరియుందురు:-

(i) ప్రతివాది తాను దావాకు గురి అయ్యెడు దాయిత్వమును ఎవరి నుండి లేక ఎవరి ద్వారా పొందునో అట్టి ఎవరేని వ్యక్తి;

(ii) ఎవరి సంపదకు ప్రతివాది నిర్వాహకుడుగ, వ్యవహారకుడుగ, లేక ఇతర ప్రతినిధిగ వ్యవహరించుచున్నాడో అట్టి ఎవరేని వ్యక్తి;

(ఎఫ్) "అనుభోగహక్కు" అనుపదపరిధిలో కాంట్రాక్టు నుండి ఉత్పన్నము కానట్టి హక్కు ద్వారా ఒక వ్యక్తి మరొకరికి చెందిన నేలలో ఏదేని భాగమును గాని మరొకరి భూమిలో పెరుగుచున్న లేక దానికి బద్ధమైయున్న లేక దానిపై ఉన్నదేనిన్నైనను గాని, తన స్వలాభము కొరకు తొలగించి వినియోగించుకొనుటకు హక్కు కలిగియున్నాడో ఆ హక్కు చేరియుండును;

(జి) "విదేశము" అనగా భారతదేశము కాకుండ ఏదేని ఇతర దేశము అని అర్థము;

(హెచ్) "సద్భావము" - తగు జాగరూకతతోను, సావధానతతోను చేయని దేదియు సద్భావముతో చేసినట్లు భావింపబడదు;

(ఐ) "వాది" అను పదపరిధిలో ఈ క్రింది వ్యక్తులు చేరియుందురు.

(i) వాది ఎవరి నుండి లేక ఎవరి ద్వారా దావా వేయు తన హక్కును పొందునో అట్టి ఎవరేని వ్యక్తి;

(ii) ఎవరి సంపదకు వాది నిర్వాహకుడుగ, వ్యవహారకుడుగ, లేక ఇతర ప్రతినిధిగ వ్యవహరించుచున్నాడో అట్టి ఎవరేని వ్యక్తి;

(జె) "కాలపరిమితి అవధి" అనగా ఏదేని దావా, అపీలు, లేక దరఖాస్తు కొరకు అనుసూచి ద్వారా విహితపరచిన కాలపరిమితి అవధి అని అర్థము. "విహిత కాలపరిమితి అవధి" అనగా ఈ చట్టపు నిబంధనల ననుసరించి సంగణన చేయబడిన కాలపరిమితి అవధి అని అర్థము;

(కే) "ప్రామిసరీ నోటు" అనగా ఏ పత్రము యొక్క రచయిత అందులో పరిమిత పరచబడిన గడువు లోపలగాని, అడిగిన వెంటనే, లేక చూడగనే మరొక వ్యక్తికి ఒక నిర్దిష్టమైన డబ్బు మొత్తమును బేషరతుగా చెల్లించుటకు తద్వారా వచనబద్ధుడగునో అట్టి ఏదేని పత్రము అని అర్థము;

(ఎల్) "దావా" అను పదపరిధిలో అపీలు గాని, దరఖాస్తు గాని చేరియుండదు;

(యమ్) "అపకృత్యము" అనగా కేవలము కాంట్రాక్టు భంగము గాని ట్రస్టు భంగము గాని కానట్టి ఒక సివిలు తప్పిదము అని అర్థము;

(ఎన్) "ట్రస్టీ" అను పదపరిధిలో బినామీదారు, తాకట్టు తీరిన తరువాత స్వాధీనము నుంచుకొనియున్న తాకట్టుదారు, లేక హక్కుమూలము లేకుండ స్వాధీనము కలిగియున్న వ్యక్తి చేరియుండరు.

భాగము 2.

## దావాలకు, అపీళ్లకు, దరఖాస్తులకు కాలపరిమితి.

కాలదోషము. 3. (1) 4 నుండి 24 వరకు (రెంటిని కలుపుకొని) గల పరిచ్ఛేదములలోని నిబంధనలకు లోబడి, విహిత కాలావధి గడచిన తరువాత వేసిన ప్రతి దావాను, చేసిన ప్రతి అపీలును మరియు పెట్టుకొనిన ప్రతి దరఖాస్తును, కాలపరిమితి దాటినదను ప్రతివాదము చేయకపోయినప్పటికినీ, కొట్టివేయవలెను.

(2) ఈ చట్టము విచిత్రము—

(ఏ) ఒక దావా —

(i) మామూలు కేసులలో, దావాపత్రము సముచిత అధికారికి సమర్పించ బడినప్పుడు;

(ii) నిర్ధన వ్యక్తి విషయమున, నిర్ధన వ్యక్తిగా దావా వేయుటకై అనుజ్ఞకోసం అతడు దరఖాస్తు చేసినప్పుడు; మరియు

(iii) న్యాయస్థానము ద్వారా పరిసమాపనము చేయబడుచున్న కంపెనీపై వేయబడిన క్లెయిము విషయమున క్లెయిముదారు అధికారిక సమాపకునకు తన క్లెయిము మొదట పంపినపుడు,

వేయబడినదగును.

(బీ) ముజరా రూపమున గాని, ఎదురు-క్లెయిము రూపమున గాని చేసిన ఏదేని క్లెయిమును ప్రత్యేక దావాగ ఎంచవలెను మరియు అది—

(i) ముజరా విషయమున, ఏ దావాలో ముజరా కోరబడినదో ఆ దావా వేయబడిన తేదీన,

(ii) ఎదురు-క్లెయిము విషయమున, న్యాయస్థానములో ఎదురు క్లెయిము వేయబడిన తేదీన,

వేయబడినట్లు భావించవలెను.

(సీ) ఉన్నత న్యాయస్థానములో వేడుకోలు నోటీసు ద్వారా పెట్టుకొను దరఖాస్తును ఆ న్యాయస్థానపు సముచిత అధికారికి సమర్పించినపుడు అట్టి దరఖాస్తు పెట్టుకొనబడినదగును.

4. ఏదేని దావాకు, అపీలుకు లేక దరఖాస్తుకు విహితపరచబడిన కాలావధి, న్యాయస్థానము మూసివేయబడిన దినమున ముగిసిన యెడల, న్యాయస్థానము తిరిగి తెరవబడిన దినమున ఆ దావాను వేయవచ్చును, అపీలును చేయవచ్చును లేక దరఖాస్తును పెట్టుకొనవచ్చును.

న్యాయస్థానము మూసివేయబడి యున్నపుడు విహితపరచబడిన కాలావధి ముగియుట.

విశదీకరణము:— న్యాయస్థానము ఏ దినమునందైనను, దాని మామూలు పని వేళలలో ఎప్పుడైనను మూయబడియుండెనో, ఈ పరిచ్ఛేదపు భావములో ఆ దినమున అది మూసివేయబడియున్నట్లు భావించవలెను.

5. ఏదేని అపీలులోని అపీలుదారు గాని, సివిలు ప్రక్రియా స్మృతి, 1908 యొక్క 21వ ఉత్తరువు లోని నిబంధనల క్రింది దరఖాస్తు కానట్టి ఏదేని ఇతర దరఖాస్తులోని దరఖాస్తుదారుగాని విహిత కాలావధిలో ఆ అపీలు చేయకుండుటకు, లేక దరఖాస్తు పెట్టుకొనకుండుటకు తనకు తగినంత కారణమున్నట్లు న్యాయస్థానమునకు రూఢిపరచుచో, అట్టి కాలావధి ముగిసిన పిమ్మట ఆ అపీలును లేక దరఖాస్తును స్వీకరించవచ్చును.

విహిత కాలావధిని కొన్ని సందర్భములలో పొడిగించుట.

1963లోని 36వ చట్టము.

విశదీకరణము:— విహిత కాలావధిని నిశ్చయించుటలో గాని సంగణన చేయుటలో గాని అపీలుదారైనను, లేక దరఖాస్తుదారైనను ఉన్నత న్యాయస్థానము యొక్క ఏదేని ఉత్తరువు, అనవాయితీ, లేక తీర్పువలన పొరపడెనను సంగతి ఈ పరిచ్ఛేద భావములో తగినంత కారణము కావచ్చును.

శాసనరీత్యా నిరర్హత.

6. (1) దావా వేయుటకు గాని, డిక్రీ అమలుకై దరఖాస్తు పెట్టుకొనుటకు గాని హక్కు కలిగిన వ్యక్తి, విహిత కాలావధి ఏ సమయము నుండి సంగణన చేయబడ వలెనో ఆ సమయమున మైనరుగా, లేక ఉన్మత్తుడుగా, లేక జడుడుగా ఉండిన యెడల, ఆ నిరర్హత లేనిచో ఆ దావా వేయుటకై లేక ఆ దరఖాస్తు పెట్టుకొనుటకై అనుసూచి యొక్క మూడవ గడిలో నిర్దిష్టపరచిన సమయమునుండి ఎంత కాలావధి అతనికి అనుమతింపబడినదో ఆ నిరర్హత అంతమైనప్పటి నుండి అంతే కాలావధిలో, ఆ దావా వేయవచ్చును; లేక దరఖాస్తు పెట్టవచ్చును.

(2) అట్టి వ్యక్తి, విహిత కాలావధి ఏ సమయము నుండి సంగణన చేయబడ వలెనో ఆ సమయమున రెండు నిరర్హతలకు గురియైయుండిన యెడల, లేక అతని నిరర్హత అంతమొందులోగా అతడు మరొక నిరర్హతకు గురియైయుండినయెడల, ఆ నిరర్హత లేనిచో అట్లు నిర్దిష్టపరచిన సమయము నుండి ఎంత కాలావధి అతనికి అనుమతింపబడినదో ఆ రెండు నిరర్హతలు అంతమైనప్పటినుండి అంతే కాలావధిలో అతడు ఆ దావా వేయవచ్చును లేక దరఖాస్తు పెట్టవచ్చును.

(3) ఆ నిరర్హత ఆ వ్యక్తి మరణించు వరకు కొనసాగిన యెడల ఆ నిరర్హత లేనిచో అట్లు నిర్దిష్టపరచిన సమయము నుండి ఎంత కాలావధి అతనికి అనుమతింప బడినదో అతడు మరణించినప్పటినుండి అంతే కాలావధిలో అతని శాసనిక ప్రతినిధి దావా వేయవచ్చును లేక దరఖాస్తు పెట్టవచ్చును.

(4) ఉపపరిచ్ఛేదము (3)లో నిర్దేశింపబడిన శాసనిక ప్రతినిధి, తాను ఎవరికి ప్రతినిధిగా ఉన్నాడో ఆ వ్యక్తి మరణించిన తేదీన అట్టి ఏ నిరర్హతకైనను గురియై యుండిన యెడల, ఉపపరిచ్ఛేదము (1) మరియు (2)లలో గల నియమములు వర్తించును.

(5) నిరర్హతకు గురియైన వ్యక్తి ఆ నిరర్హత అంతమైన తరువాత మరణించినను, ఈ పరిచ్ఛేదము క్రింద అతనికి అనుమతింపబడిన కాలావధిలోగా మరణించినయెడల, ఆ నిరర్హత లేనిచో, ఆ వ్యక్తి మరణించియుండనియెడల అతనికి ఎంత కాలావధి లభ్యమైయుండెడిదో అతడు మరణించినప్పటి నుండి అంతే కాలావధిలో అతని శాసనిక ప్రతినిధి దావా వేయవచ్చును లేక దరఖాస్తు పెట్టవచ్చును.

<u>విశదీకరణము</u>:- ఈ పరిచ్ఛేదము నిమిత్తము "మైనరు" అనుపదపరిధిలో గర్భస్థ శిశువు చేరియుండును.

అనేక మంది వ్యక్తులలో ఒకరి నిరర్హత.

7. దావా వేయుటకు గాని, డిక్రీ అమలుకై దరఖాస్తు పెట్టుకొనుటకు గాని ఉమ్మడిగా హక్కు కలిగియున్న అనేకమంది వ్యక్తులలో ఒకరు ఏదేని అట్టి నిరర్హతకు గురియైయుండి, అట్టి వ్యక్తి సమ్మతి లేకుండ తీరుదల రసీదు ఈయగలిగిన యెడల, వారందరికి వ్యతిరేకముగా కాలగమనము ప్రారంభమగును. కాని అట్టి తీరుదల రసీదు ఈయలేనియెడల, వారిలో ఒకరు ఇతరుల సమ్మతి లేకుండ అట్టి తీరుదల రసీదు నిచ్చుటకు సమర్థుడగునంతవరకు, లేక ఆ నిరర్హత అంతమగువరకు, వారెవరికిని వ్యతిరేకముగ కాలగమనము ప్రారంభము కాదు.

<u>విశదీకరణము I</u>:- ఏదేని స్థిరాస్తికి సంబంధించిన దాయిత్వముతో సహా, ప్రతిరకపు దాయిత్వపు తీరుదలకు ఈ పరిచ్ఛేదము వర్తించును.

<u>విశదీకరణము II</u>:- ఈ పరిచ్ఛేదము నిమిత్తము, మితాక్షర శాసనము వర్తించు హిందూ అవిభక్త కుటుంబపు మేనేజరు, ఉమ్మడి కుటుంబపు ఆస్తిని నిర్వహించుచున్నచో మాత్రమే, ఆ కుటుంబములోని ఇతర సభ్యుల సమ్మతి లేకుండ తీరుదల రసీదు ఇచ్చుటకు అతడు సమర్థుడైనట్లు భావింపబడును.

ప్రత్యేక మినహాయింపులు.

8. 6వ పరిచ్ఛేదము లేక 7వ పరిచ్ఛేదములోనిదేదియు పూర్వ-క్రయపు హక్కులను అమలుపరచుటకైన దావాలకు వర్తించదు, మరియు ఏదేని దావా లేక దరఖాస్తుకు ఉండు కాలపరిమితి అవధిని నిరర్హత అంతమొందినప్పటినుండి, లేక నిరర్హతకు గురియైన వ్యక్తి మరణించినప్పటినుండి మూడు సంవత్సరములకు మించి పొడిగించునదిగ భావింపబడరాదు.

కాలగమనము నిరంతరాయమై ఉండుట.

9. కాలగమనము ఒకసారి ప్రారంభమైన యెడల, దావా వేయుటకుగాని, లేక దరఖాస్తు పెట్టుకొనుటకు గాని ఆ తరువాత కలిగిన నిరర్హత, లేక అసమర్థత ఏదియు దానిని ఆపలేదు:

అయితే, ఋణదాత యొక్క సంపదను గూర్చి వ్యవహారణాధికార పత్రములు అతని ఋణస్థునికి ఈయబడిన యెడల, ఋణమును రాబట్టుకొనుటకు వేసెడు దావాకు కాలపరిమితి అవధి యొక్క గమనము ఆ వ్యవహారణము కొనసాగుచున్న కాలములో తాత్కాలికముగ నిలిచియుండును.

ట్రస్టీలపైనను, వారి ప్రతినిధుల పైనను దావాలు.

10. ఈ చట్టము నందలి పై నిబంధనలలో ఏమి ఉన్నప్పటికిని, ఏ వ్యక్తి యందు ఏదేని నిర్దిష్ట ప్రయోజనము కొరకు ఆస్తి ట్రస్టుగా నిహితమైయున్నదో, ఆ వ్యక్తి వద్దగాని, అతని శాసనిక ప్రతినిధుల వద్ద గాని (విలువగల ప్రతిఫలమునిచ్చిన హస్తాంతరణదారులు కానట్టి) హస్తాంతరణదారుల వద్ద గాని ఉన్న అట్టి ఆస్తినిగాని, దాని ఆదాయమును గాని అనుసరించు నిమిత్తమై, లేక అట్టి ఆస్తిని గూర్చిన లేక ఆదాయమును గూర్చిన లెక్కల కొరకై అతనిపై గాని, వారిపైగాని, వేయబడు ఏ దావాకైనను, ఎంతకాలము గడచినప్పటికిని కాలదోషము ఉండదు.

<u>విశదీకరణము</u>:- ఈ పరిచ్ఛేదము నిమిత్తము, హిందూ, ముస్లిము, లేక బౌద్ధ మతమునకు చెందిన దేవాదాయములో లేక ధర్మాదాయములో చేరియున్న ఏదేని ఆస్తిని ఒక నిర్దిష్ట ప్రయోజనము కొరకు ట్రస్టుగా నిహితమైన ఆస్తియని భావించవలెను; ఆ ఆస్తియొక్క మేనేజరును దాని ట్రస్టీగా భావించవలెను.

ఈ చట్టము విస్తరించునట్టి రాజ్యక్షేత్రము లకు వెలుపల చేసికొనబడిన కాంట్రాక్టులపై దావాలు.

11. (1) జమ్మూ-కాశ్మీరు రాజ్యములో గాని, ఒక విదేశములో గాని చేసికొనబడిన కాంట్రాక్టులపై, ఈ చట్టము విస్తరించునట్టి రాజ్యక్షేత్రములలో వేయబడిన దావాలు, ఈ చట్టములోని కాలపరిమితిని గూర్చిన నియమములకు లోబడియుండును.

(2) జమ్మూ-కాశ్మీరు రాజ్యములో గాని, ఒక విదేశములో గాని అమలునందున్న కాలపరిమితిని గూర్చిన నియమమేదైనను, ఆ రాజ్యములో గానీ, ఆ విదేశములో గాని చేసికొనబడిన కాంట్రాక్టుపై సదరు రాజ్యక్షేత్రములలో వేయబడిన దావాకు-

(ఏ) ఆ నియమము ఆ కాంట్రాక్టును అంతరింపచేసిననే తప్ప, మరియు

(బీ) అట్టి నియమము ద్వారా విహితపరచబడిన కాలావధి పర్యంతము ఆ పక్షకారులు ఆ రాజ్యములోగాని, ఆ విదేశములోగాని అధివసించి యుండిననే తప్ప,

ప్రతివాదము కానేరదు.

## <u>భాగము 3.</u>

## <u>కాలపరిమితి అవధిని సంగణన చేయుట.</u>

శాసనిక చర్యలలో కాలమును మినహాయించుట.

12. (1) ఏదేని దావా, అపీలు, లేక దరఖాస్తు కొరకు ఉండు కాలపరిమితి అవధిని సంగణన చేయుటలో, ఏ దినము నుండి అట్టి కాలావధిని సంగణన చేయవలసి యున్నదో ఆ దినమును మినహాయించవలెను.

(2) అపీలు కొరకు గాని, అపీలు చేయుటకు అనుజ్ఞకొరకైన దరఖాస్తు కొరకు గాని, తీర్పు యొక్క పునరీక్షణ, లేక పునర్విలోకనము కొరకుగాని కాల పరిమితి అవధిని సంగణన చేయుటలో, ఫిర్యాదుకు గురియైన తీర్పు ఏ దినమున చెప్ప బడినదో ఆ దినమును మినహాయించవలెను; మరియు ఏ డిక్రీ, దండనోత్తరువు, లేక ఉత్తరువుపై అపీలు చేయబడినదో, లేదా దానిని పునరీక్షణ గాని పునర్విలోకనము గాని చేయవలసినదని కోరబడినదో ఆ డిక్రీ, దండనోత్తరువు, లేక ఉత్తరువు యొక్క నకలును పొందుటకు పట్టిన కాలమును మినహాయించవలెను.

(3) డిక్రీపై గాని ఉత్తరువుపై గాని అపీలు చేయబడిన యెడల, లేక దానిని పునరీక్షణ గాని, పునర్విలోకనము గాని చేయవలసినదని కోరబడిన యెడల, లేక డిక్రీ లేదా ఉత్తరువుపై అపీలు చేయుటకుగాను అనుజ్ఞకొరకు దరఖాస్తు చేయబడినయెడల, ఆ డిక్రీ, లేదా ఉత్తరువు ఏ తీర్పుపై ఆధారపడియున్నదో ఆ తీర్పు యొక్క నకలును పొందుటకు పట్టిన కాలమును కూడ మినహాయించవలెను.

(4) ఒక అధినిర్ణయమును తోసిపుచ్చుటకు చేయు దరఖాస్తుకొరకగు కాల పరిమితి అవధిని సంగణన చేయుటలో, ఆ అధినిర్ణయపు నకలును పొందుటకు పట్టిన కాలమును మినహాయించవలెను.

<u>విశదీకరణము</u>:- ఈ పరిచ్ఛేదము క్రింద డిక్రీ లేదా ఉత్తరువు యొక్క నకలును పొందుటకు పట్టిన కాలమును సంగణన చేయుటలో, దాని నకలుకై దరఖాస్తు పెట్టుకొనబడుటకు పూర్వము డిక్రీ లేదా ఉత్తరువును తయారు చేయుటలో న్యాయస్థానమునకు పట్టిన ఏదేని కాలమును మినహాయించరాదు.

**నిర్ధన వ్యక్తిగ దావా వేయుటకై లేక అపీలు చేయుటకై అనుజ్ఞ కొరకు దరఖాస్తు చేయబడిన సందర్భములలో కాలమును మినహాయించుట.**

13. నిర్ధన వ్యక్తిగ దావా వేయుటకై లేక అపీలు చేయుటకై అనుజ్ఞకొరకు దరఖాస్తు చేయబడి, అది తిరస్కరింపబడినట్టి ఏదేని సందర్భములో ఆ దావా, లేక అపీలు కొరకు విహితపరచబడిన కాలపరిమితి అవధిని సంగణన చేయుటలో, దరఖాస్తు దారు అట్టి అనుజ్ఞకొరకై తన దరఖాస్తును సద్భావముతో నడుపుచుండిన కాలమును మినహాయించవలెను, అట్టి దావా, లేక అపీలు విషయమున విహితపరచిన న్యాయ స్థానపు ఫీజు చెల్లింపబడినమీదట ఆ దావాకు లేక అపీలుకు ఆ న్యాయస్థానపు ఫీజు ప్రప్రథమములోనే చెల్లింపబడియుండినచో ఉండియుండెడి బలప్రభావములే ఉన్నట్లు న్యాయస్థానము ఎంచవచ్చును.

**అధికారిత లేని న్యాయస్థానములో సద్భావపూర్వకముగ చర్యను నడిపిన కాలమును మినహాయించుట.**

14. (1) ఏదేని దావావేయుటకు ఉండెడు కాలపరిమితి అవధిని సంగణన చేయుటలో, అదే వివాదాంశమునకు సంబంధించిన మరొక సివిలు చర్యను, అధికారితా లోపము వలన గాని, అదే మాదిరి ఇతర కారణము వలన గాని దానిని గ్రహింపజాలనట్టి న్యాయస్థానములో-ఆ న్యాయస్థానము ప్రథమ విచారణ న్యాయస్థానమైనను, అపీలు, లేక పునరీక్షణ న్యాయస్థానమైనను - వాది సద్భావముతో ప్రతివాదిపై తగు జాగురూకతతో నడిపించుచున్నయెడల, వాది ఆ చర్యను అందు అట్లు నడుపుచుండిన కాలమును మినహాయించవలెను.

(2) ఏదేని దరఖాస్తు పెట్టుకొనుటకు ఉండెడు కాలపరిమితి అవధిని సంగణన చేయుటలో, అదే పరిహారముకొరకై మరొక సివిలు చర్యను, అధికారితా లోపము వలనగాని, అదేమాదిరి ఇతర కారణమువలన గాని, దానిని గ్రహింపజాలనట్టి న్యాయ స్థానములో - ఆ న్యాయస్థానము ప్రథమ విచారణ న్యాయస్థానమైనను, అపీలు, లేక పునరీక్షణ న్యాయస్థానమైనను - దరఖాస్తుదారు సద్భావముతో అదే పక్షకారుపై తగు తత్పరతతో నడిపించుచున్నయెడల, దరఖాస్తుదారు ఆ చర్యను అందు అట్లు నడుపుచుండిన కాలమును మినహాయించవలెను.

(3) సివిలు ప్రక్రియా స్మృతి, 1908 యొక్క 23వ ఉత్తరువులోని నియమము 2లో ఏమి ఉన్నప్పటికిని, ఆ ఉత్తరువులోని నియమము 1 క్రింద న్యాయస్థానము మంజూరు చేసిన అనుజ్ఞపై చేయబడిన క్రొత్త దావా సంబంధమున,- అట్టి అనుజ్ఞ న్యాయస్థానము యొక్క అధికారితా లోపము వలన గాని, అదే మాదిరి ఇతర కారణమువలన గాని మొదటి దావా తప్పక విఫలమగునను ఆధారముపై మంజూరు చేయబడినదైనయెడల - ఉపపరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలు వర్తించును. 1908 లోని 5వ చట్టము.

__విశదీకరణము__:- ఈ పరిచ్ఛేదము నిమిత్తము,-

(ఏ) పూర్వపు సివిలు చర్య నడుచుచుండిన కాలావధిని మినహాయించుటలో, ఆ చర్యను మొదలిడిన దినమును, అది అంతమైన దినమును, రెంటిని కూడ లెక్కలోనికి తీసికొనవలెను.

(బీ) అపీలును ప్రతిఘటించుచుండిన వాది, లేక దరఖాస్తుదారు, చర్యను నడుపుచున్నట్లు భావింపబడుదురు.

(సీ) పక్షకారుల యొక్క లేక వ్యాజ్య కారణముల యొక్క అపసంయోజనము అధికారితా లోపము మాదిరి కారణముగ భావింపబడును.

15. (1) ఏ దావా వేయబడుట, లేక ఏ డిక్రీ అమలుపరచబడుట, వ్యాదేశము ద్వారా గాని, ఉత్తరువు ద్వారా గాని నిలుపుదల చేయబడినదో ఆ దావాకు, లేక ఆ డిక్రీని అమలుపరచుటకై పెట్టుకొను దరఖాస్తుకు ఉండు కాలపరిమితి అవధిని సంగణన చేయుటలో, ఆ వ్యాదేశము లేక ఉత్తరువు కొనసాగిన కాలమును, ఆ వ్యాదేశము జారీ చేయబడిన లేక ఆ ఉత్తరువు చేయబడిన దినమును, అది ఉపసంహరింపబడిన దినమును మినహాయించవలెను. కొన్ని ఇతర సందర్భములలో కాలమును మినహాయించుట.

(2) తత్సమయమున అమలునందున్న ఏదేని శాసన నిబంధనలననుసరించి, ఏ దావాను గూర్చి నోటీసు ఈయబడినదో, లేక ఏ దావాకు ప్రభుత్వము యొక్క, లేదా ఎవరేని ఇతర ప్రాధికారి యొక్క పూర్వ సమ్మతి గాని, పూర్వ మంజూరీగాని కావలసి యున్నదో ఆ దావాకు ఉండు కాలపరిమితి అవధిని సంగణన చేయుటలో, అట్టి నోటీసు కాలావధిని, లేక సందర్భానుసారముగ, అట్టి సమ్మతినిగాని, మంజూరీనిగాని పొందుటకు పట్టిన కాలమును మినహాయించవలెను.

__విశదీకరణము__:- ప్రభుత్వము యొక్క లేక ఎవరేని ఇతర ప్రాధికారి యొక్క సమ్మతిని గాని, మంజూరీని గాని పొందుటకు పట్టిన కాలమును మినహాయించుటలో సమ్మతినిగాని, మంజూరీని గాని పొందుటకై దరఖాస్తు పెట్టబడిన తేదీని, ప్రభుత్వము యొక్క లేక ఇతర ప్రాధికారి యొక్క ఉత్తరువు అందిన తేదీని-రెంటిని కూడ లెక్కలోనికి తీసికొనవలెను.

(3) ఒక వ్యక్తి దివాలాదారయినట్లు న్యాయ నిర్ణయము చేయుట కొరకైన చర్యలలో నియమింపబడిన ఎవరేని రిసీవరుచే లేక మధ్యకాలీన రిసీవరుచే, లేదా ఒక కంపెనీ పరిసమాపనము కొరకైన చర్యలలో నియమింపబడిన ఎవరేని సమాపకునిచే, లేక తాత్కాలిక సమాపకునిచే చేయబడిన ఏదేని దావాకు లేక డిక్రీ అమలుపరచుటకై పెట్టుకొను దరఖాస్తుకు ఉండు కాలపరిమితి అవధిని సంగణన చేయుటలో, అట్టి చర్య ప్రారంభించబడిన తేదీతో ఆరంభమై అట్టి రిసీవరు, లేక సందర్భానుసారముగ అట్టి సమాపకుని నియామకపు తేదీనుండి మూడు మాసములు గడుచుటతో అంతమగు కాలావధిని మినహాయించవలెను.

(4) డిక్రీని అమలుపరచుటలో జరుపబడిన విక్రయపు కొనుగోలుదారు స్వాధీనము చేసికొనుటకై వేయుదావాకు ఉండు కాలపరిమితి అవధిని సంగణన చేయుటలో, ఆ విక్రయమును త్రోసిపుచ్చుటకైన చర్య నడిచిన కాలమును మినహాయించవలెను.

(5) ఏ దావాకైనను ఉండు కాలపరిమితి అవధిని సంగణన చేయుటలో, ప్రతివాది భారతదేశములోను, భారతదేశమునకు వెలుపలిదై కేంద్ర ప్రభుత్వ పరిపాలన క్రింద గల రాజ్యక్షేత్రములలోను లేకుండిన కాలమును మినహాయించవలెను.

దావావేయు హక్కు ప్రాప్తించి నపుడుగాని అంతకుపూర్వము గాని మరణించి నందు వలన కలుగు ప్రభావము.

16. (1) జీవించియుండినచో దావా వేయుటకుగాని, దరఖాస్తు పెట్టుటకుగాని హక్కు కలిగియుండి ఉండెడి ఎవరేని వ్యక్తి ఆ హక్కు ప్రాప్తించుటకు పూర్వమే మరణించిన యెడల, లేక ఎవరేని వ్యక్తి మరణించిన మీదట మాత్రమే దావా వేయుటకు గాని, దరఖాస్తు పెట్టుటకు గాని హక్కు ప్రాప్తించు నెడల, మృతునికి అట్టి దావా వేయుటకుగాని, అట్టి దరఖాస్తు పెట్టుటకు గాని సమర్థత కలిగిన శాసనిక ప్రతినిధి ఉన్నప్పటినుండి కాలపరిమితి అవధిని సంగణన చేయవలెను.

(2) ఏ వ్యక్తి జీవించియుండినచో అతనిపై దావా వేయుటకు గాని, దరఖాస్తు పెట్టుటకుగాని హక్కు ప్రాప్తించియుండెడిదో ఆ వ్యక్తి ఆ హక్కు ప్రాప్తించుటకు పూర్వమే మరణించినయెడల, లేక ఏ వ్యక్తిపైనైనను దావా వేయు లేక దరఖాస్తు పెట్టు హక్కు అట్టి వ్యక్తి మరణించినమీదటనే ప్రాప్తించునెడల, వాదిచే అట్టి దావా వేయబడుటకు లేక అట్టి దరఖాస్తు పెట్టబడుటకు మృతునికి శాసనిక ప్రతినిధి ఉన్నప్పటి నుండి కాలపరిమితి అవధిని సంగణన చేయవలెను.

(3) ఉపపరిచ్ఛేదము (1) లేక ఉపపరిచ్ఛేదము (2) లోనిదేదియు, పూర్వక్రయపు హక్కు అమలుపరచుటకైన దావాలకుగాని, స్థిరాస్తి యొక్క లేక వంశ పారంపర్య పదవి యొక్క స్వాధీనము కొరకైన దావాలకు గాని వర్తించదు.

కపటము, లేక పొరపాటు యొక్క ప్రభావము.

17. (1) ఈ చట్టము ద్వారా కాలపరిమితి అవధి విహితపరచబడిన ఏదేని దావా, లేక దరఖాస్తు అయిన సందర్భములో—

(ఏ) ఆ దావా లేదా దరఖాస్తు, ప్రతివాది, లేక ప్రత్యర్థి, లేక అతని ఏజెంటు యొక్క కపటముపై ఆధారపడియుండినయెడల; లేక

(బీ) పైన చెప్పబడినట్టి ఎవరేని వ్యక్తి యొక్క కపటము వలన ఆ దావా, లేదా దరఖాస్తు ఆధారపడియున్న హక్కు, లేక హక్కుమూలము గురించి తెలియరాకుండజేయబడిన యెడల; లేక

(సీ) పొరపాటువలని పరిణామములను పరిహరించుటకై ఆ దావా వేయబడిన యెడల లేక దరఖాస్తు పెట్టబడిన యెడల;

(డీ) వాది యొక్క లేక దరఖాస్తుదారు యొక్క హక్కు నిరూపించుటకు ఆవశ్యకమైన ఏదేని దస్తావేజు కపటముతో అతని నుండి దాచబడిన యెడల;

వాది, లేక దరఖాస్తుదారు ఆ కపటమును లేక పొరపాటును కనుగొనునంతవరకు, లేక యుక్తమైన తత్పరతతో దానిని కనుగొనగలిగి యుండునంతవరకు; లేక దాచబడిన దస్తావేజు అయిన సందర్భములో, ఆ దాచబడిన దస్తావేజును దాఖలు చేయుటకు, లేక దానిని తప్పనిసరిగ దాఖలు చేయించుటకు వాది, లేక దరఖాస్తుదారు మొదటిసారిగ అవకాశమును గలిగియుండునంతవరకు కాలపరిమితి అవధి యొక్క గమనము ప్రారంభముకాదు.

అయితే, ఈ పరిచ్ఛేదములోనిదేదియు, ఈ క్రింది సందర్భములలో ఏదేని ఆస్తిని రాబట్టుకొనుటకై, లేక దానిపై ఏదేని ప్రభారమును అమలుపరచుటకై లేక దానికి సంబంధించిన ఏదేని వ్యవహారమును తోసిపుచ్చుటకై ఏదేని దావా వేయుటకు లేక దరఖాస్తు పెట్టుటకు వీలు కలిగించదు.

(i) కపటపూరితమైనదాని సందర్భములో ఆ ఆస్తిని కపటముతో సంబంధము లేనట్టి వ్యక్తి, విలువగల ప్రతిఫలమునకు కొనియుండి, అది కపటపూరిత మైనదని దానిని కొనుగోలుచేయు సమయమున ఎరుగకుండుట, లేక అట్లని విశ్వసించుటకు కారణము లేకుండుట, లేక

(ii) పొరపాటు జరిగిన సందర్భములో, ఏ వ్యవహారములో పొరపాటు జరిగినదో ఆ వ్యవహారమునకు తరువాత ఆ ఆస్తిని, పొరపాటు జరిగినదని తెలియనట్టి లేక అట్లని విశ్వసించుటకు కారణము లేనట్టి వ్యక్తి విలువగల ప్రతిఫలమునకు కొనియుండుట; లేక

(iii) దస్తావేజు దాచబడిన సందర్భములో, దాచుటతో సంబంధములేని వ్యక్తి ఆ ఆస్తిని విలువగల ప్రతిఫలమునకు కొనియుండి ఆ దస్తావేజు దాచ బడినదని దానిని కొనుగోలుచేయు సమయమున ఎరుగకుండుట లేక అట్లని విశ్వసించుటకు కారణము లేకుండుట.

(2) నిర్ణీత ఋణస్థుడు కాలపరిమితి అవధిలోగా ఏదేని డిక్రీని లేక ఉత్తరువును కపటముతోగాని, బలప్రయోగముతోగాని అమలు జరుగకుండ చేసిన యెడల, నిర్ణీత ఋణదాత సదరు కాలావధి ముగిసిన పిమ్మట పెట్టిన దరఖాస్తుపై న్యాయస్థానము ఆ డిక్రీని లేక ఉత్తరువును అమలుజరుపుటకు ఉండు కాలావధిని పొడిగించవచ్చును:

అయితే, ఆ కపటము కనుగొనబడిన, లేక సందర్భానుసారముగ, బల ప్రయోగము చేయుట ఆగిపోయిన తేదీనుండి, ఒక సంవత్సరము లోపల అట్టి దరఖాస్తు చేయబడవలెను.

18. (1) ఏదేని ఆస్తి, లేక హక్కు విషయమున వేయబడు దావాకు, లేక పెట్టబడు దరఖాస్తుకు విహితపరచిన కాలావధి ముగియుటకు పూర్వము, ఏ పక్షకారుకు ప్రతికూలముగ ఆ ఆస్తి, లేక హక్కు క్లెయిము చేయబడినదో, ఆ పక్షకారు గాని ఎవరి ద్వారా అతనికి ఆ హక్కుమూలము, లేక దాయిత్వము కలుగు చున్నదో ఆ వ్యక్తి గాని అట్టి ఆస్తి, లేక హక్కు విషయమున తనకు దాయిత్వము గలదని ఒప్పుకొనినట్లు వ్రాసి, దానిపై సంతకము చేసినయెడల, అట్టి ఒప్పుదలపై అట్లు సంతకము చేసిన సమయమునుండి క్రొత్తగా కాలపరిమితిని సంగణన చేయవలెను. వ్రాతమూలకమైన ఒప్పుదల యొక్క ప్రభావము.

(2) వ్రాతమూలకమైన ఒప్పుదల తేదీ లేనిదైనయెడల, దానిపై సంతకము చేయబడిన సమయము గురించి వాగ్రూప సాక్ష్యము ఈయబడవచ్చును; అయితే, భారత సాక్ష్య చట్టము, 1872 యొక్క నిబంధనలకు లోబడి, దాని యందలి విషయములను గూర్చిన సాక్ష్యమును స్వీకరించరాదు. 1872 లోని 1వ చట్టము.

<u>విశదీకరణము</u>:- ఈ పరిచ్ఛేదము నిమిత్తము -

(ఏ) ఒప్పుదలలో, ఆస్తిని, లేక హక్కును గూర్చిన స్వభావమును కచ్చితముగా నిర్దిష్టపరచకపోయినను, లేక చెల్లింపుకు, అంద జేయుటకు, నిర్వర్తించుటకు, లేక అనుభవించుటకు సమయము ఇంకను రాలేదని ఉద్ఘాటించియున్నను, లేక చెల్లించుటకు, అంద జేయుటకు, నిర్వర్తించుటకు, లేక అనుభవించుటకై అనుజ్ఞనిచ్చుటకు నిరాకరించియున్నను, లేక ముజరా క్లెయిము జోడింపబడియున్నను, లేక ఆ ఒప్పుదల ఆ ఆస్తికిగాని, హక్కుకు గాని హక్కుమూలము లేని వ్యక్తికి సంబోధింపబడియున్నను, అది తగిన ఒప్పుదల కావచ్చును.

(బి) "సంతకము చేసిన" అను పదమునకు స్వయముగా గాని, ఈ విషయమున తగు రీతిన ప్రాధికారము పొందిన ఏజెంటు ద్వారా గాని సంతకము చేసిన అని అర్థము; మరియు

(సి) డిక్రీని గాని, ఉత్తరువును గాని అమలుపరచుటకు పెట్టిన దరఖాస్తును, ఏదేని ఆస్తికిగాని, హక్కుకు గాని సంబంధించిన దరఖాస్తు అయినట్లు భావించరాదు.

ఋణము బాపతున గాని, అనురిక్థముపై వడ్డీ బాపతున గాని చెల్లింపు చేయుటవలన ప్రభావము.

19. ఏదేని ఋణమునుగాని, అనురిక్థమునుగానీ చెల్లించవలసిన వ్యక్తిచే, లేక ఈ విషయమున తగురీతిగ ప్రాధికారము పొందిన అతని ఏజెంటుచే, విహిత కాలావధి ముగియుటకు పూర్వము ఆ ఋణము బాపతునగాని, అనురిక్థముపై వడ్డీ బాపతున గాని చెల్లింపు చేయబడినయెడల, చెల్లింపు చేయబడిన సమయము నుండి క్రొత్తగా కాలపరిమితి అవధిని సంగణన చేయవలెను:

అయితే 1928 జనవరి 1వ తేదీకి పూర్వము వడ్డీ చెల్లింపబడిన సందర్భములో తప్ప, చెల్లింపు చేసినట్లు తెలుపు ఒప్పుదల చెల్లింపు చేసిన వ్యక్తి యొక్క దస్తూరిలో గాని, వ్రాతమూలకముగా ఉండి అతనిచే సంతకము చేయబడి గాని ఉండవలెను.

<u>విశదీకరణము</u>:- ఈ పరిచ్ఛేదము నిమిత్తము,-

(ఏ) తాకట్టు క్రింది భూమి తాకట్టుదారు స్వాధీనములో ఉండినయెడల, అట్టి భూమి యొక్క మక్తాను, లేక ఫలసాయమును స్వీకరించుటను చెల్లింపుగా భావించవలెను;

(బి) "ఋణము" అను పదపరిధియందు న్యాయస్థానపు డిక్రీ క్రింద గాని ఉత్తరువు క్రింద గాని చెల్లింపదగు డబ్బు చేరియుండదు.

వేరొక వ్యక్తిచే చేయబడిన ఒప్పుదల, లేక చెల్లింపు యొక్క ప్రభావము.

20. (1) 18వ పరిచ్ఛేదము మరియు 19వ పరిచ్ఛేదములోని "ఈ విషయమున తగురీతిన ప్రాధికారము పొందిన ఏజెంటు" అను పదబంధ పరిధియందు, నిరర్హతకు గురియైన వ్యక్తి విషయములో, అతని శాసనిక సంరక్షకుడు, కమిటీ, లేక మేనేజరు, లేదా ఒప్పుదలపై సంతకము చేయుటకైనను, చెల్లింపు చేయుటకైనను అట్టి సంరక్షకుడు, కమిటీ, లేక మేనేజరు నుండి తగురీతిగ ప్రాధికారము పొందిన ఏజెంటు చేరియుండును.

(2) సదరు పరిచ్ఛేదములోనిదేదియు, అనేకమంది ఉమ్మడి కాంట్రాక్టర్లు, భాగస్వాములు, నిర్వాహకులు, లేక తాకట్టుదార్లలో ఒకరిని, వారిలో ఏ ఇతరునిచే నైనను, లేక ఇతరులచేనైనను, లేక ఆ ఇతరుని లేదా ఇతరుల ఏజెంటుచేనైనను వ్రాత మూలక ఒప్పుదలపై సంతకము చేయబడినదను, లేక చెల్లింపు చేయబడినదను కారణమున మాత్రమే దాయిత్వమునకు గురిచేయదు.

(3) సదరు పరిచ్ఛేదముల నిమిత్తము,-

(ఏ) హిందూ శాసనము వర్తించెడు వారై, ఆస్తికి పరిమిత సొంతదారైన ఎవరిచేనైనను, లేక అతని నుండి తగురీతిగ ప్రాధికారము పొందిన ఏజెంటుచేనైనను ఏదేని దాయిత్వమును గురించి ఒప్పుదల సంతకము చేయబడినచో లేక చెల్లింపు చేయబడినచో, ఆ ఒప్పుదల, లేక సందర్భానుసారముగా ఆ చెల్లింపు అట్టి దాయిత్వమునకు ఉత్తరాధికారియగు ఉత్తరహక్కుదారు విషయమున శాసనమాన్య మైనదైయుండును.

(బి) ఏదేని దాయిత్వము ఒక హిందూ అవిభక్త కుటుంబమునకు గాని, అట్టి కుటుంబముగ దాని కొరకు గాని ఏర్పడినయెడల, ఆ కుటుంబమునకు తత్సమయమున

ఉన్న మేనేజరుచే గాని, అతని నుండి తగురీతిగ ప్రాధికారము పొందిన ఏజెంటుచేగాని చేయబడిన ఒప్పుదలను, లేక చెల్లింపును కుటుంబము అంతటి తరఫున చేయబడినదైనట్లు భావించవలెను.

21. (1) దావా వేయబడిన తరువాత, క్రొత్తగా ఒక వాదిని గాని, ప్రతివాదిని గాని ప్రతిస్థాపితుని చేసినయెడల లేక చేర్చినయెడల, అతనికి సంబంధించినంతవరకు, అతడు అట్లు పక్షకారుగా చేయబడినప్పుడు ఆ దావా వేయబడినట్లుగ భావించవలెను: *క్రొత్తగా వాదిని గాని ప్రతివాదిని గాని ప్రతిస్థాపితుని చేయుట, లేక చేర్చుటవలన కలుగు ప్రభావము.*

అయితే, క్రొత్తగా ఒక వాదిని గాని, ప్రతివాదిని గాని చేర్చకపోవుట సద్భావముతో చేయబడిన ఒక పొరపాటు కారణమున జరిగినదని న్యాయస్థానమునకు రూఢియైనయెడల, అట్టి వాదికి లేక ప్రతివాదికి సంబంధించినంతవరకు ఆ దావా అంతకు పూర్వపు ఏదేని తేదీననే వేయబడినట్లు భావించవలెనని ఆ న్యాయస్థానము ఆదేశించవచ్చును.

(2) దావా నడుచుచుండగా ఏదేని హితము హస్తాంతరణ చేయబడిన లేక సంక్రమించిన కారణముగ ఒక పక్షకారు చేర్చబడిన యెడల, లేక ప్రతిస్థాపితుడైన యెడల, లేక ఒక వాది ప్రతివాదిగ చేయబడినయెడల, ఒక ప్రతివాది వాదిగ చేయబడినయెడల ఉపపరిచ్ఛేదము (1) లోనిదేదియు ఆ కేసుకు వర్తించదు.

22. కాంట్రాక్టు భంగము కొనసాగుచుండు సందర్భములో, లేక అపకృత్యము కొనసాగుచుండు సందర్భములో, సందర్భానుసారముగ ఆ భంగము, లేక అపకృత్యము కొనసాగుచుండు కాలావధి యందలి ప్రతిక్షణమున క్రొత్తగా కాలపరిమితి అవధి యొక్క గమనము ప్రారంభమగుచుండును. *కొనసాగుచుండు భంగములు మరియు అపకృత్యములు.*

23. ఏదైన నిర్దిష్ట హాని వాస్తవముగ వాటిల్లిననే తప్ప వ్యాజ్య కారణము ఉత్పన్నము కాని కార్యమును గురించిన నష్టపరిహారపు దావా అయిన సందర్భములో, కాలపరిమితి అవధిని ఆ హాని వాటిల్లిన సమయమునుండి సంగణన చేయవలెను. *ప్రత్యేక నష్టము కలుగనిదే చర్యాయోగ్యముకాని కృత్యముల కొరకు నష్టపరిహారపు దావాలు.*

24. ఈ చట్టము నిమిత్తము, పత్రములన్నియు గ్రెగోరియన్ క్యాలెండరును నిర్దేశించి రూపొందించబడినట్లు భావింపబడవలెను. *పత్రములలో పేర్కొనబడిన కాలము యొక్క సంగణన.*

## భాగము 4.

## స్వాధీనపరముకొనుట ద్వారా స్వామ్యము నార్జించుట.

25. (1) ఏదేని భవనముతోపాటు ఆ భవనమునకు చేరుటను, వెలుతురును, లేక గాలిని ఉపయోగించుకొనుటను ఒక అనుభోగహక్కుగను, హక్కునుబట్టియును నిరంతరాయముగా ఇరువది సంవత్సరముల పాటు శాంతియుతముగా అనుభవించిన యెడలను, ఏదేని దారినిగాని, జలమార్గమును గాని, ఏదేని నీటిని ఉపయోగించుకొనుటను గాని, (సకారాత్మకమైనదైనను, నకారాత్మకమైనదైనను) ఏదేని ఇతర అనుభోగహక్కును గాని అందుకు హక్కుమూలమును క్లెయిము చేయు ఏ వ్యక్తి అయినను ఒక అనుభోగహక్కుగను, హక్కునుబట్టియును నిరంతరాయముగా ఇరువది సంవత్సరములపాటు శాంతియుతముగను, బాహాటముగను అనుభవించినయెడలను, అట్లు చేరుటకును, వెలుతురును లేక గాలిని ఉపయోగించుకొనుటకును, దారికిని, జలమార్గమునకును, నీటిని ఉపయోగించుకొనుటకును లేక ఇతర అనుభోగ హక్కుకును గల హక్కు సంపూర్ణమైనదియు రద్దుచేయుటకు వీలులేనిదియు అగును. *చిరకాలానుభవము ద్వారా అనుభోగ హక్కుల ఆర్జన.*

(2) సదరు ప్రతి ఇరువది సంవత్సరముల కాలావధి, అట్టి కాలావధికి సంబంధించిన క్లెయిమును ప్రతిఘటించు దావా వేయబడుటకు అవ్యవహిత పూర్వపు రెండు సంవత్సరముల లోపల అంతమగు కాలావధిగ ఎంచబడవలెను.

(3) ఏ ఆస్తిపై ఉపపరిచ్ఛేదము (1) క్రింద హక్కు క్లెయిము చేయబడినదో ఆ ఆస్తి ప్రభుత్వమునకు చెందినదైనయెడల, "ఇరువది సంవత్సరములు" అను పదములకు బదులు "ముప్పది సంవత్సరములు" అను పదములు ఉంచబడినట్లుగా ఆ ఉపపరిచ్ఛేదమును అన్వయించవలెను.

విశదీకరణము:- క్లెయిముదారుకానట్టి ఇతర వ్యక్తిచేసిన కార్యము వలన కలిగిన ఆటంకము కారణముగ స్వాధీనము, లేక అనుభవము వాస్తవముగ కొనసాగకుండిననే తప్ప, మరియు అట్టి ఆటంకమును గూర్చియు, దానిని కలిగించిన, లేక కలిగించుటకు ప్రాధికారము నిచ్చిన వ్యక్తిని గూర్చియు క్లెయిముదారుకు తెలిసిన తరువాత ఒక సంవత్సరముపాటు ఆ ఆటంకము సహించబడిననే తప్ప లేక మౌనముగా అంగీకరింపబడిననే తప్ప, ఏదియు ఈ పరిచ్ఛేదపు భావములో అంతరాయముకాదు.

అనుసేవి సంపత్తి ఉత్తర హక్కు దారు పక్షమున మినహాయింపు.

26. ఏ భూమి, లేక నీటియందు, లేక ఏ భూమి, లేక నీటిమీదుగా లేక ఏ భూమి, లేక నీటినుండి ఏదేని అనుభోగహక్కు అనుభవింపబడినదో, లేక ఉత్పన్నమైనదో ఆ భూమిని లేక నీటిని జీవితపర్యంత హితము క్రింద గాని, దానిని పురస్కరించుకొని గాని అనుదానము చేయబడినప్పటినుండి మూడు సంవత్సరములకు మించిన కాలావధి కొరకు గాని కలిగియున్నయెడల, అట్టి హితము, లేక కాలావధి అంతమొందినపుడు సదరు భూమికి, లేక నీటికి హక్కు కలిగియున్న వ్యక్తిచే అట్లు అంతమొందిన పిదప మూడు సంవత్సరముల లోపల, క్లెయిము ప్రతిఘటింపబడిన సందర్భములో, అట్టి హితము, లేక కాలావధి కొనసాగుచుండగా అట్టి అనుభోగ హక్కు అనుభవింపబడిన కాలమును ఇరువది సంవత్సరముల కాలావధిని సంగణన చేయుటలో మినహాయించవలెను.

ఆస్తికిగల హక్కు అంతరించుట.

27. ఏదేని ఆస్తి స్వాధీనము కొరకు దావా వేయుటకై ఏ వ్యక్తికైనను ఇందు మూలముగ పరిమితపరచిన కాలావధి అంతముకాగానే అట్టి ఆస్తికి అతనికిగల హక్కు అంతరించును.

## భాగము 5.

## వివిధ విషయములు.

కొన్ని చట్టముల సవరణ. (1882 లోని 5వ చట్టము.) (1908 లోని 5వ చట్టము.)

28. భారత అనుభోగ హక్కుల చట్టము, 1882 లోని 15వ పరిచ్ఛేదములో "అరువది సంవత్సరములు" అను పదములకు బదులు "ముప్పది సంవత్సరములు" అను పదములను ఉంచవలెను మరియు సివిలు ప్రక్రియా స్మృతి, 1908 లోని 48వ పరిచ్ఛేదమును వదలి వేయవలెను.

వ్యావృత్తులు. (1872 లోని 9వ చట్టము.)

29. (1) ఈ చట్టములోనిదేదియు, భారత కాంట్రాక్టు చట్టము, 1872 యొక్క 25వ పరిచ్ఛేదమునకు భంగము కలిగించదు.

(2) ఏదేని దావాకు, అపీలుకు, లేక దరఖాస్తుకు అనుసూచి ద్వారా విహిత పరచిన కాలావధికి భిన్నమైన కాలపరిమితి అవధిని ఏదేని ప్రత్యేక లేక స్థానిక శాసనము విహితపరచునెడల, 3వ పరిచ్ఛేదము యొక్క నిబంధనలు అట్టి కాలావధి అనుసూచి ద్వారా విహితపరచిన కాలావధి అయియుండిన ఎట్లో అట్లే వర్తించును; మరియు ఏదేని ప్రత్యేక లేక స్థానిక శాసనము ద్వారా ఏదేని దావాకు, అపీలుకు లేక దరఖాస్తుకు విహితపరచబడిన ఏదేని కాలపరిమితి అవధిని నిర్ధారణ చేయు నిమిత్తము 4 నుండి

24 వరకు గల (రెంటిని కలుపుకొని) పరిచ్ఛేదములలోని నిబంధనలు, అట్టి ప్రత్యేక లేక స్థానిక శాసనము ద్వారా అభివ్యక్తముగ అవి ఎంతవరకు, ఎంతమేరకు మినహాయింపబడలేదో అంతవరకును, అంత మేరకును మాత్రమే వర్తించును.

(3) వివాహమునకు, విడాకులకు సంబంధించి తత్సమయమున అమలు నందున్న ఏదేని శాసనములో నిబంధనలు వేరు విధముగ ఉన్ననే తప్ప, ఈ చట్టములోని దేదియు అట్టి ఏదేని శాసనము క్రింది ఏ దావాకైనను లేక ఇతర చర్యకైనను వర్తించదు.

(4) 25వ పరిచ్ఛేదము, 26వ పరిచ్ఛేదము మరియు 2వ పరిచ్ఛేదములోని "అనుభోగ హక్కు" యొక్క నిర్వచనము భారత అనుభోగ హక్కుల చట్టము, 1882 తత్సమయమున విస్తరించునట్టి రాజ్యక్షేత్రములలో ఏర్పడు కేసులకు వర్తించవు. 1882 లోని 5వ చట్టము.

దావాలు మొదలైన వాటికి విహిత పరచిన కాలావధి భారత కాల పరిమితి చట్టము, 1908 ద్వారా విహితపరచబడిన కాలావధి కంటె తక్కువగా ఉన్నపుడు, అట్టి దావాలు మొదలైన వాటి కొరకు నిబంధన.

30. ఈ చట్టములో ఏమియున్నప్పటికిని, -

(ఏ) ఏదేని దావాకు గల కాలపరిమితి అవధి, భారత కాలపరిమితి చట్టము, 1908 ద్వారా విహితపరచబడిన కాలపరిమితి అవధి కంటె తక్కువగా ఉన్నపుడు, ఆ దావాను ఈ చట్టము ప్రారంభమైనప్పటినుండి ఏడు సంవత్సరముల కాలావధి, లేక భారత కాలపరిమితి చట్టము, 1908 ద్వారా అట్టి దావాకు విహితపరచబడిన కాలావధి - వీటిలో ఏ కాలావధి ముందు ముగియునో ఆ కాలావధిలోగా వేయవచ్చును:

అయితే, అట్టి ఏ దావా విషయమునన్నైనను, దానికై భారత కాలపరిమితి చట్టము, 1908 క్రింద విహితపరచబడిన కాలపరిమితి అవధి కంటె ముందుగా సదరు ఏడు సంవత్సరముల కాలావధి ముగియుచుండి, భారత కాలపరిమితి చట్టము, 1908 క్రింద అట్టి దావా విషయమున ఉండు కాలపరిమితి అవధిలో ఈ చట్టము ప్రారంభమగుటకు పూర్వమే గతించియున్న కాలములో సదరు ఏడు సంవత్సరముల కాలావధిని కలుపుకొనగా ఆ మొత్తము కాలావధి అట్టి దావాకు ఈ చట్టము క్రింద విహితపరచబడిన కాలపరిమితి అవధి కంటె తక్కువగా ఉన్నచో, అప్పుడు ఆ దావాను ఈ చట్టము క్రింద దానికి విహితపరచబడిన కాలపరిమితి అవధిలోగా వేయవచ్చును. (1908 లోని 9వ చట్టము) (1908 లోని 9వ చట్టము)

(బి) ఏదేని అపీలుకు లేక దరఖాస్తుకు గల కాలపరిమితి అవధి భారత కాలపరిమితి చట్టము, 1908 ద్వారా విహితపరచబడిన కాలపరిమితి అవధి కంటె తక్కువగా ఉన్నపుడు, ఈ చట్టము ప్రారంభమైనప్పటి నుండి తొంబది దినముల కాలావధి, లేక భారత కాలపరిమితి చట్టము, 1908 ద్వారా అట్టి అపీలుకు లేక దరఖాస్తుకు విహితపరచబడిన కాలావధి - వీటిలో ఏ కాలావధి ముందు ముగియునో ఆ కాలావధిలోగా ఆ అపీలును చేయవచ్చును లేక ఆ దరఖాస్తును పెట్టవచ్చును. 1908 లోని 9వ చట్టము. 1908 లోని 9వ చట్టము.

కాలదోషము పట్టిన లేక నడుచుచున్న దావాలు మొదలగు వాటిని గూర్చిన నిబంధనలు.

31. ఈ చట్టములోనిదేదియు-

(ఏ) భారత కాలపరిమితి చట్టము, 1908 ద్వారా విహితపరచబడినట్టి కాల పరిమితి అవధి, ఈ చట్టము ప్రారంభమగుటకు పూర్వము ముగిసినట్టి ఏదేని దావాను వేయుటకుగాని, అపీలును చేయుటకు గాని, దరఖాస్తును పెట్టుటకు గాని వీలు కలిగించదు; లేక

(బి) అట్టి ప్రారంభమునకు పూర్వము వేయబడి, లేక చేయబడి, లేక పెట్టబడి, అట్టి ప్రారంభమున నడుచుచున్న ఏదేని దావాకు, అపీలుకు లేక దరఖాస్తుకు భంగము కలిగించదు. 1908 లోని 9వ చట్టము.

32. భారత కాలపరిమితి చట్టము, 1908 ఇందు మూలముగ రద్దు చేయబడినది. రద్దు. (1908 లోని 9వ చట్టము.)

## అనుసూచి

**(కాలపరిమితి అవధులు)**

(2 (జే) మరియు 3 పరిచ్ఛేదములను చూడుడు)

**మొదటి విభాగము – దావాలు.**

| దావా వివరములు (1) | కాలపరిమితి అవధి (2) | కాలావధి గమనము ప్రారంభమగు సమయము (3) |
|---|---|---|
| **భాగము 1 – లెక్కలకు సంబంధించిన దావాలు.** | | |
| 1. పక్షకారుల మధ్య అన్యోన్యమైన అర్థ్యర్థనలు ఉన్నయెడల, పారస్పరికమైన, తెల్పని, వాడకపు ఖాతాపై రావలసిన బాకీ కొరకు. | మూడు సంవత్సరములు | ఒప్పుకొనబడిన లేక రుజువు చేయబడిన కడపటి పద్దు ఖాతాలో నమోదు అయిన సంవత్సరాంతము; అట్టి సంవత్సరమును ఆ ఖాతా వలెనే సంగణన చేయవలెను. |
| 2. లెక్క తేల్చుటకొరకు అడ్తీదారుపై. | మూడు సంవత్సరములు | ఏజన్సీ కొనసాగుచుండగా లెక్కలు అడగబడి నిరాకరింపబడినప్పుడు, లేక అట్లు అడగబడని యెడల ఏజన్సీ అంతమైనప్పుడు. |
| 3. ఏజెంటుచే స్వీకరింపబడి, లెక్క చెప్పబడని చరాస్తికొరకై యజమానిచే తన ఏజెంటుపై. | మూడు సంవత్సరములు | ఏజన్సీ కొనసాగుచుండగా లెక్కలు అడగబడి నిరాకరింపబడినప్పుడు లేక అట్లు అడగబడనియెడల ఏజన్సీ అంతమైనప్పుడు. |
| 4. నిర్లక్ష్యము, లేక దుర్వర్తనకుగాను ఏజెంట్లపై యజమానులు వేయు ఇతర దావాలు. | మూడు సంవత్సరములు | నిర్లక్ష్యము, లేక దుర్వర్తనను గూర్చి వాదికి తెలియవచ్చినప్పుడు. |
| 5. విఘటన మొనర్చబడిన భాగస్వామ్యపు లెక్కతేల్చుటకొరకు, దాని లాభములందలి వాటాకొరకు. | మూడు సంవత్సరములు | విఘటన తేదీ. |
| **భాగము 2 – కాంట్రాక్టులకు సంబంధించిన దావాలు.** | | |
| 6. నావికుని వేతనముల కొరకు. | మూడు సంవత్సరములు | ఏ సముద్రయాన కాలములో వేతనములు ఆర్జింపబడినవో ఆ సముద్రయానము యొక్క అంతమున. |
| 7. ఎవరేని ఇతర వ్యక్తి విషయమున వేతనముల కొరకు. | మూడు సంవత్సరములు | వేతనములు చెల్లించవలసివచ్చినప్పుడు. |

| దావా వివరములు | కాలపరిమితి అవధి | కాలావధి గమనము ప్రారంభమగు సమయము |
|---|---|---|
| 8. హోటలు, పాంథశాల, లేక వసతి గృహమును నడుపు వ్యక్తిచే విక్రయింపబడిన ఆహారము, లేక పానీయము యొక్క మూల్యము కొరకు. | మూడు సంవత్సరములు | ఆహారమును లేక పానీయమును అందజేసినప్పుడు. |
| 9. వసతి గృహపు మూల్యము కొరకు. | మూడు సంవత్సరములు | మూల్యము చెల్లింపు చేయ వలసివచ్చినప్పుడు. |
| 10. సరుకులను పోగొట్టినందుకై లేక వాటికి హానికలిగించినందుకై నష్ట పరిహారము కొరకు వాహకునిపై. | మూడు సంవత్సరములు | పోగొట్టినప్పుడు లేక హాని కలిగించినప్పుడు. |
| 11. సరుకులను అందజేయనందుకై లేక వాటిని అందజేయుటలో ఆలస్యము చేసినందుకై నష్టపరిహారము కొరకు వాహకునిపై. | మూడు సంవత్సరములు | సరుకులను అందజేయవలసి యున్నప్పుడు. |
| 12. జంతువులు, వాహనములు, పడవలు, లేక గృహోపకరణముల బాడుగ కొరకు. | మూడు సంవత్సరములు | బాడుగను చెల్లించవలసివచ్చి నప్పుడు. |
| 13. అందజేయవలసినట్టి సరుకులకై ముందు చెల్లింపుగా యిచ్చిన డబ్బులో మిగులుకొరకు. | మూడు సంవత్సరములు | సరుకులను అందజేయవలసి యున్నప్పుడు. |
| 14. అరువును గురించి నియత కాలావధి విషయమై కరారు ఏదియు లేనియెడల, విక్రయించబడి అంద జేయబడిన సరుకుల మూల్యము కొరకు. | మూడు సంవత్సరములు | సరుకులు అందజేయబడిన తేదీ. |
| 15. అరువును గురించి నియత కాలా వధి ముగిసిన పిమ్మట మూల్యము చెల్లింపవలసియుండునట్లుగ విక్రయింపబడి, అందజేయబడిన సరుకుల మూల్యము కొరకు. | మూడు సంవత్సరములు | అరువు కాలావధి ముగిసినప్పుడు. |
| 16. విక్రయించబడి, అందజేయబడిన సరుకుల మూల్యమును వినిమయ పత్రము ద్వారా చెల్లింపవలసి యుండి అట్టి పత్రము యేదియు ఈయబడనప్పుడు, ఆ మూల్యము కొరకు. | మూడు సంవత్సరములు | ఈయవలసిన వినిమయపత్రపు గడువు గడచిపోయినప్పుడు. |

| దావా వివరములు | కాలపరిమితి అవధి | కాలావధి గమనము ప్రారంభమగు సమయము |
|---|---|---|
| 17. అరువును గురించి నియత కాలావధి విషయమై కరారు ఏదియు లేనియెడల, వాది ప్రతివాదికి విక్రయించిన వృక్షముల లేక పెరుగుచున్న పైర్ల మూల్యము కొరకు. | మూడు సంవత్సరములు | విక్రయపు తేదీ. |
| 18. ప్రతివాది కోరికపై అతని కొరకు వాది చేసిన పనికి మూల్యము చెల్లించుటకు గడువేదియు నియతము చేయబడనియెడల, అట్టి మూల్యము కొరకు. | మూడు సంవత్సరములు | ఆ పని చేయబడినప్పుడు. |
| 19. అప్పిచ్చినడబ్బు బాపతునరావలసిన డబ్బు కొరకు. | మూడు సంవత్సరములు. | అప్పు ఈయబడినప్పుడు. |
| 20. అప్పిచ్చినతడు డబ్బుకు గాను చెక్కును ఇచ్చినప్పుడు అదే రకపు దావా. | మూడు సంవత్సరములు | చెక్కు చెల్లించబడినప్పుడు. |
| 21. అడిగిన వెంటనే చెల్లింపవలసి యుండునను కరారు క్రింద అప్పుగా ఈయబడిన డబ్బుకొరకు. | మూడు సంవత్సరములు | అప్పు ఈయబడినప్పుడు. |
| 22. అడిగిన వెంటనే చెల్లింపవలసి యుండునట్లు బ్యాంకరు వద్దనున్న ఖాతాదారుయొక్క డబ్బుతో సహా, అడిగిన వెంటనే చెల్లించవలసియుండునను కరారు క్రింద డిపాజిటు చేయబడు డబ్బు కొరకు | మూడు సంవత్సరములు | అడిగినపుడు. |
| 23. ప్రతివాదికొరకు చెల్లించినడబ్బుకై వాదికి చెల్లించవలసిన డబ్బు కొరకు. | మూడు సంవత్సరములు | డబ్బు చెల్లించబడినప్పుడు. |
| 24. వాది ఉపయోగార్థమై ప్రతివాది స్వీకరించిన డబ్బుకై ప్రతివాది వాదికి చెల్లించవలసిన డబ్బుకొరకు | మూడు సంవత్సరములు | డబ్బు స్వీకరింపబడినప్పుడు. |
| 25. ప్రతివాది నుండి వాదికి రావలసిన డబ్బుపై వడ్డీ క్రింద చెల్లించవలసిన డబ్బు కొరకు. | మూడు సంవత్సరములు | వడ్డీ రావలసినదైనప్పుడు. |

| | దావా వివరములు | కాలపరిమితి అవధి | కాలావధి గమనము ప్రారంభమగు సమయము |
|---|---|---|---|
| 26. | ప్రతివాదికి, వాదికి మధ్య అంగీకరింపబడిన లెక్కలనుబట్టి ప్రతివాది నుండి వాదికి రావలసియున్న డబ్బు బాపతున వాదికి చెల్లింపవలసిన డబ్బు కొరకు. | మూడు సంవత్సరములు | ప్రతివాదిచే గాని, ఈ విషయమున తగు రీతిగా ప్రాధికారము పొందిన అతని ఏజెంటుచే గాని సంతకము చేయబడిన వ్రాతలో ఋణము భవిష్యత్కాలములో చెల్లించవలసియుండునట్లు కరారు చేసుకొనబడిననే తప్ప, అట్లు సంతకము చేయబడిన వ్రాతలో లెక్కలు అంగీకరింపబడినప్పుడు, అదే సమయమున పైన చెప్పినట్లు కరారు చేసుకొనబడియున్న యెడల అట్టి భవిష్యత్కాలము వచ్చినపుడు. |
| 27. | ఏదేని ఒక పనిని ఒక నిర్దిష్ట సమయమునగాని, నిర్దిష్ట అనిశ్చిత సంఘటన జరిగినప్పుడు గాని చేయుదునన్న వాగ్దాన భంగమునకై నష్టపరిహారము కొరకు. | మూడు సంవత్సరములు | ఆ నిర్దిష్ట సమయము వచ్చినప్పుడు లేక ఆ అనిశ్చిత సంఘటన జరిగినప్పుడు. |
| 28. | సాదా బాండుపై చెల్లింపు దినము నిర్దిష్టపరచియుండిన యెడల. | మూడు సంవత్సరములు | అట్లు నిర్దిష్టపరచబడిన దినము. |
| 29. | సాదా బాండుపై అట్టి తేదీ నిర్దిష్ట పరచబడనియెడల. | మూడు సంవత్సరములు | బాండు నిష్పాదింపబడిన తేదీ. |
| 30. | షరతుకు లోనైయుండు బాండుపై | మూడు సంవత్సరములు | షరతు ఉల్లంఘించబడినప్పుడు. |
| 31. | తేదీకి పిమ్మట నియత సమయమున చెల్లింపవలసిన వినిమయపత్రము లేక ప్రామిసరీనోటుపై. | మూడు సంవత్సరములు | వినిమయ పత్రము, లేక ప్రామిసరీనోటు చెల్లింపు చేయవలసినదైనప్పుడు. |
| 32. | ఒక నియత సమయమున గాక, చూడగనే, లేక చూసిన పిమ్మట చెల్లింపవలసిన వినిమయపత్రముపై | మూడు సంవత్సరములు | వినిమయపత్రము సమర్పింపబడినప్పుడు. |
| 33. | ఒకానొక స్థలమున చెల్లింపబడవలసినట్లు ప్రతిగ్రహించబడిన వినిమయపత్రముపై. | మూడు సంవత్సరములు | వినిమయపత్రము ఆ స్థలమున సమర్పింపబడినప్పుడు. |
| 34. | చూసిన పిమ్మట లేక అడిగిన పిమ్మట నియత సమయమున చెల్లింపవలసిన వినిమయపత్రముపై లేక ప్రామిసరీనోటుపై. | మూడు సంవత్సరములు | నియత సమయము ముగిసినప్పుడు. |

| | దావా వివరములు | కాలపరిమితి అవధి | కాలావధి గమనము ప్రారంభమగు సమయము |
|---|---|---|---|
| 35. | అడిగిన వెంటనే చెల్లింపవలసినదై యుండి, దావా వేయు హక్కు లేకుండచేయు లేక వాయిదావేయు ఏదేని వ్రాతతో కూడియుండని వినిమయపత్రముపై లేక ప్రామిసరీనోటుపై. | మూడు సంవత్సరములు | వినిమయ పత్రము, లేక ప్రామిసరీనోటు యొక్క తేదీ. |
| 36. | కిస్తులలో చెల్లింపవలసిన ప్రామిసరీనోటుపై లేక బాండుపై. | మూడు సంవత్సరములు | మొదటి చెల్లింపు గడువు ముగియగా, చెల్లింపబడవలసిన భాగము విషయమున ఆ మొదటి గడువు ముగిసినప్పుడు; ఇతర భాగముల విషయమున ఆయా చెల్లింపు గడువులు ముగిసినప్పుడు. |
| 37. | కిస్తులలో చెల్లింపవలసియుండి ఒక కిస్తును గాని, అంతకెక్కువ కిస్తులను గాని చెల్లించుటలో వ్యతిక్రమము జరుగుచో పూర్తిగా చెల్లింపవలసియుండునను నిబంధనను కలిగియుండు ప్రామిసరీ నోటుపై, లేక బాండుపై. | మూడు సంవత్సరములు | చెల్లింపుదారు (పేయీ) లేక బాధ్యతాకారి ఆ నిబంధనవలని మేలును వదులుకొనియుండిననే తప్ప, వ్యతిక్రమము జరిగినప్పుడు; అటు తరువాత అట్టి నిబంధనవలని మేలును వదులుకొననట్టి క్రొత్త వ్యతిక్రమము జరిగినప్పుడు. |
| 38. | ఒకనొక సంఘటన జరిగిన తరువాత చెల్లింపుదారుకు (పేయీ) ఇచ్చివేయబడుటకై ప్రామిసరీనోటు రచయితచే అన్యవ్యక్తికి ఈయబడిన ప్రామిసరీనోటుపై. | మూడు సంవత్సరములు | చెల్లింపుదారుకు (పేయీ) అందజేయబడిన తేదీ. |
| 39. | అనాదరింపబడిన ఒక విదేశీ వినిమయ పత్రముపై-ఆక్షేపధ్రువీకరణ చేయబడి నోటీసు ఈయబడినయెడల. | మూడు సంవత్సరములు | నోటీసు ఈయబడినప్పుడు. |
| 40. | అప్రతిగ్రహణ ద్వారా అనాదరింపబడినట్టి వినిమయ పత్ర డ్రాయరుపై చెల్లింపుదారు (పేయీ)చే. | మూడు సంవత్సరములు | ప్రతిగ్రహించుటకు నిరాకరించిన తేదీ. |
| 41. | సర్దుబాటు వినిమయ పత్రము యొక్క ప్రతిగ్రహీతచే డ్రాయరుపై | మూడు సంవత్సరములు | ప్రతిగ్రహీత వినిమయపత్రపు మొత్తమును చెల్లించినపుడు. |
| 42. | మూల ఋణస్థునిపై హామీదారుచే | మూడు సంవత్సరములు | హామీదారు ఋణదాతకు చెల్లించినప్పుడు. |

| | దావా వివరములు | కాలపరిమితి అవధి | కాలావధి గమనము ప్రారంభమగు సమయము |
|---|---|---|---|
| 43. | ఒక హామీదారుచే సహ-హామీదారునపై. | మూడు సంవత్సరములు | హామీదారు తన వాటాను మించి ఏదైనను చెల్లించినప్పుడు. |
| 44. | (ఏ) మరణమును గూర్చిన రుజువు భీమా కర్తలకు ఈయబడిన లేక వారిచే పొందబడిన తరువాత భీమా డబ్బు చెల్లింపబడవలసినదైనప్పుడు ఆ భీమా పాలిసీపై. | మూడు సంవత్సరములు | మృతుడు మరణించిన తేదీ, లేక పాలిసీపై క్లెయిము భాగత: గాని, పూర్తిగా గాని నిరాకరింపబడినయెడల, అట్టి నిరాకరణ తేదీ. |
| | (బీ) నష్టమును గూర్చిన రుజువు భీమా కర్తలకు ఈయబడిన లేక వారిచే పొందబడిన తరువాత, భీమా డబ్బు చెల్లింపబడవలసినదైనప్పుడు ఆ భీమా పాలిసీపై. | మూడు సంవత్సరములు | నష్టమును కలిగించిన సంఘటన జరిగిన తేదీ, లేక పాలిసీపై క్లెయిము భాగత: గాని పూర్తిగాగాని నిరాకరింపబడినయెడల, అట్టి నిరాకరణ తేదీ. |
| 45. | భీమాకర్తలు ఎన్నుకొన్నచో ప్రభావ శూన్యకరణీయమైన పాలిసీ క్రింద చెల్లింపబడిన ప్రీమియములను వసూలు చేసికొనుటకై భీమాదారుచే | మూడు సంవత్సరములు | భీమాకర్తలు పాలిసీని ప్రభావ శూన్యమొనర్చుటకు ఎన్నుకొనినప్పుడు. |
| 46. | వేలునామా నిర్వాహకుడు, లేక వ్యవహారకుడు అనురిక్థమును ఎవరికి చెల్లించినాడో లేక అస్తులను ఎవరికి పంచిపెట్టినాడో ఆ వ్యక్తిచే తప్పనిసరిగ దానిని వాపసు చేయించుటకు భారత ఉత్తరాధికార చట్టము, 1925 (1925 లోని 39వది) యొక్క 360వ పరిచ్ఛేదము క్రింద లేక 361వ పరిచ్ఛేదము క్రింద. | మూడు సంవత్సరములు | చెల్లింపు చేసిన, లేక పంచిపెట్టిన తేదీ. |
| 47. | వర్తమానమునందుండి, తరువాత నిష్ఫలమైన ప్రతిఫలము ఆధారముగా చెల్లింపబడిన డబ్బు కొరకు. | మూడు సంవత్సరములు | నిష్ఫలమైన తేదీ. |
| 48. | సంయుక్త డిక్రీ క్రింద చెల్లింపవలసిన పూర్తి మొత్తమును గాని ఆ మొత్తములో తన వాటాకు మించిగాని చెల్లించినట్టి ఒక పక్షకారుచే, లేక తాను మరియు తన | మూడు సంవత్సరములు | వాది తన వాటాకు మించి చెల్లించిన తేదీ. |

| దావా వివరములు | కాలపరిమితి అవధి | కాలావధి గమనము ప్రారంభమగు సమయము |
|---|---|---|
| సహ-వాటాదారు చెల్లించవలసిన రెవెన్యూ మొత్తమును పూర్తిగా గాని ఆ మొత్తములో తన వాటాకు మించిగాని చెల్లించినట్టి సంయుక్త సంపద యొక్క వాటాదారుచే అభిదాయము చెల్లింపు కొరకు. | | |
| 49. మృతుడైన ట్రస్టీ యొక్క సంపదపై అభిదాయపు క్లెయిమును అమలు చేయించుటకు సహ-ట్రస్టీచే. | మూడు సంవత్సరములు | అభిదాయము కొరకైన హక్కు ప్రాప్తించినపుడు. |
| 50. అవిభక్త కుటుంబము యొక్క సంయుక్త సంపద బాపతున ఆ సంపద యొక్క మేనేజరు చేసిన చెల్లింపు విషయమున అభిదాయము కొరకు ఆ మేనేజరుచే. | మూడు సంవత్సరములు | చెల్లింపు తేదీ. |
| 51. వాదికి చెందిన స్థిరాస్తి నుండి ప్రతివాది అక్రమముగ పొందిన లాభముల కొరకు. | మూడు సంవత్సరములు | లాభములు పొందినప్పుడు. |
| 52. భాటకపు (రెంటు) బకాయి కొరకు | మూడు సంవత్సరములు | బకాయి చెల్లించవలసినదైనప్పుడు. |
| 53. స్థిరాస్తి విక్రయదారుచే, చెల్లించని క్రయధనమును వ్యక్తిగతముగ చెల్లించుట కొరకు. | మూడు సంవత్సరములు | విక్రయము పూర్తి చేయుటకై నియతము చేయబడిన గడువు, లేక (పూర్తిచేయుటకై నియతము చేయబడిన గడువు తరువాత హక్కు మూలము ప్రతిగ్రహింపబడిన యెడల) ప్రతిగ్రహణ తేదీ. |
| 54. కాంట్రాక్టు యొక్క నిర్దిష్ట నిర్వర్తన కొరకు. | మూడు సంవత్సరములు | నిర్వర్తన కొరకు నియతము చేయబడిన తేదీ, లేక అట్టి తేదీ ఏదియు నియతము చేయబడనిచో, నిర్వర్తన నిరాకరింపబడినదని వాదికి తెలియవచ్చినప్పుడు. |
| 55. ఇందు నిర్దిష్టముగ నిబంధనలు చేయబడనట్టి అభివ్యక్తమైన లేక గర్భితమైన ఏదేని కాంట్రాక్టు భంగము విషయమున నష్టపరిహారము కొరకు. | మూడు సంవత్సరములు | కాంట్రాక్టు భంగము జరిగినప్పుడు, లేక (భంగములు ఒకటి తరువాత ఒకటి వరుసగా జరుగునెడల) ఏ భంగము విషయమున దావా వేయబడినదో ఆ భంగము జరిగినప్పుడు, లేక (అది కొనసాగెడు భంగము అగునెడల) ఆ భంగము అంతమైనప్పుడు. |

| దావా వివరములు | కాలపరిమితి అవధి | కాలావధి గమనము ప్రారంభమగు సమయము |
|---|---|---|
| **భాగము 3 – ప్రఖ్యానములకు సంబంధించిన దావాలు.** | | |
| 56. జారీ చేయబడిన లేక రిజిస్టరు చేయబడిన పత్రమును కూటరచన యని ప్రఖ్యానించుటకు. | మూడు సంవత్సరములు | జారీ, లేక రిజిస్టరు అయినట్లు వాదికి తెలియవచ్చినప్పుడు. |
| 57. జరిగినదని చెప్పబడిన దత్తస్వీకారము, శాసనమాన్యతలేనిదని లేక వాస్తవముగా అది ఎన్నడూ జరుగలేదని ప్రఖ్యానమును పొందుటకు. | మూడు సంవత్సరములు | జరిగినదని చెప్పబడిన దత్తస్వీకారమును గూర్చి వాదికి తెలియవచ్చినప్పుడు. |
| 58. ఏదేని ఇతర ప్రఖ్యానమును పొందుటకు. | మూడు సంవత్సరములు | దావా వేయు హక్కు మొట్టమొదటిసారిగ ప్రాప్తించినపుడు. |
| **భాగము 4 – డిక్రీలకును, పత్రములకును సంబంధించిన దావాలు.** | | |
| 59. పత్రమును గాని, డిక్రీని గాని రద్దు చేయుటకు లేక త్రోసి పుచ్చుటకు, లేక కాంట్రాక్టును రద్దు చేయుటకొరకు. | మూడు సంవత్సరములు | పత్రమును లేక డిక్రీని రద్దు చేయించుటకు లేక త్రోసివేయించుటకు, లేక కాంట్రాక్టును రద్దు చేయించుటకు వాదికి హక్కు కలిగించు సంగతులను గూర్చి మొట్టమొదటిసారిగ అతనికి తెలియవచ్చినప్పుడు. |
| 60. సంరక్షితుని యొక్క సంరక్షకుడు చేసిన ఆస్తి అంతరణను త్రోసి పుచ్చుటకు– | మూడు సంవత్సరములు | సంరక్షితునికి మెజారిటీ సంప్రాప్తించినపుడు. |
| (ఏ) మెజారిటీ సంప్రాప్తించిన సంరక్షితునిచే | | |
| (బీ) సంరక్షితుని శాసనిక ప్రతినిధిచే– | | |
| (i) సంరక్షితుడు, మెజారిటీ సంప్రాప్తించిన తేదీ నుండి మూడు సంవత్సరములలోగా మరణించినప్పుడు. | మూడు సంవత్సరములు | సంరక్షితునికి మెజారిటీ సంప్రాప్తించినపుడు. |
| (ii) సంరక్షితుడు, మెజారిటీ సంప్రాప్తించుటకు పూర్వమే మరణించినపుడు. | మూడు సంవత్సరములు | సంరక్షితుడు మరణించినప్పుడు. |

| దావా వివరములు | కాలపరిమితి అవధి | కాలావధి గమనము ప్రారంభమగు సమయము |
|---|---|---|
| | **<u>భాగము 5 — స్థిరాస్తికి సంబంధించిన దావాలు.</u>** | |
| 61. తాకట్టు కర్తచే— | | |
| (ఏ) తాకట్టు పెట్టిన స్థిరాస్తిని విమోచన చేయించుకొనుటకు లేక దాని స్వాధీనమును తిరిగి పొందుటకు. | ముప్పది సంవత్సరములు | విమోచన చేయించుకొనుటకు, లేక స్వాధీనమును తిరిగి పొందుటకు హక్కు ప్రాప్తించినప్పుడు. |
| (బీ) తాకట్టు పెట్టబడి ఆ తరువాత విలువగల ప్రతిఫలమునకు తాకట్టుదారుచే అంతరణ చేయబడిన స్థిరాస్తి స్వాధీనమును తిరిగిపొందుటకు. | పండ్రెండు సంవత్సరములు | అంతరణను గూర్చి వాదికి తెలియవచ్చినప్పుడు. |
| (సీ) తాకట్టు తీరుదల అయిన తరువాత తాకట్టుదారు పొందిన అదనపు వసూళ్లను రాబట్టుకొనుటకు. | మూడు సంవత్సరములు | తాకట్టు ఆస్తిపై తాకట్టుకర్త తిరిగి ప్రవేశించినప్పుడు. |
| 62. స్థిరాస్తిపై తాకట్టు ద్వారా ప్రతిభూతి కల్పింపబడిన, లేక అన్యథా ప్రభారము మోపబడిన డబ్బు చెల్లింపబడునట్లు చేయుటకు. | పండ్రెండు సంవత్సరములు | ఏ డబ్బుకై దావావేయబడినదో ఆ డబ్బు చెల్లించవలసిన దైనపుడు. |
| 63. తాకట్టుదారుచే— | | |
| (ఏ) పురోబంధన కొరకు | ముప్పది సంవత్సరములు | తాకట్టు ద్వారా ప్రతిభూతి కల్పింపబడిన డబ్బు చెల్లించ వలసినదైనప్పుడు. |
| (బీ) తాకట్టు పెట్టబడిన స్థిరాస్తి స్వాధీనము కొరకు | పండ్రెండు సంవత్సరములు | తాకట్టుదారు స్వాధీనమును పొందుటకు హక్కుదారైనప్పుడు. |
| 64. వాది స్థిరాస్తి యొక్క స్వాధీనము కలిగియుండగా అతనిని అట్టి స్వాధీనము నుండి తొలగించినప్పుడు, హక్కుమూలము ఆధారముగ కాక పూర్వపు స్వాధీనము ఆధారముగ ఆ స్థిరాస్తి యొక్క స్వాధీనము కొరకు. | పండ్రెండు సంవత్సరములు | స్వాధీనము నుండి తొలగించ బడిన తేదీ. |
| 65. హక్కు మూలము ఆధారముగ స్థిరాస్తి యొక్క లేక అందలి ఏదేని హితము యొక్క స్వాధీనము కొరకు. | పండ్రెండు సంవత్సరములు | ప్రతివాది యొక్క స్వాధీనము వాదికి ప్రతికూలమైనదైనప్పుడు. |

| దావా వివరములు | కాలపరిమితి అవధి | కాలావధి గమనము ప్రారంభమగు సమయము |
|---|---|---|
| <u>విశదీకరణము</u>:- ఈ అనుచ్ఛేదము నిమిత్తము-<br>(ఏ) శేషహక్కుదారు, (భూస్వామి కానట్టి) ఉత్తరభోగ హక్కుదారు, లేక వసీయతుదారుచే దావా వేయబడినయెడల.<br>సందర్భానుసారముగ, ఆ శేష హక్కుదారుకు, ఉత్తరభోగ హక్కుదారుకు, లేక వసీయతుదారుకు స్వాధీనమునకు హక్కుచేకూరినపుడు మాత్రమే ప్రతివాది యొక్క స్వాధీనము ప్రతికూలమైనదిగ భావింపబడును.<br>(బీ) హిందూ, లేక ముస్లిము స్త్రీ మరణించిన మీదట స్థిరాస్తి స్వాధీనమునకు హక్కుదారైన హిందూ, లేక ముస్లిముచే దావా వేయబడినదైనయెడల, ఆ స్త్రీ మరణించినప్పుడు మాత్రమే ప్రతివాది యొక్క స్వాధీనము ప్రతికూలమైనదిగ భావింపబడును.<br>(సీ) విక్రయము జరిగిన తేదీన నిర్ణీత ఋణస్థునకు స్వాధీనము లేనప్పుడు, డిక్రీని అమలుపరచుటలో జరిగిన విక్రయపు కొనుగోలుదారుచే దావా వేయబడినయెడల, ఆ కొనుగోలుదారును స్వాధీనము లేనట్టి నిర్ణీత ఋణస్థుని యొక్క ప్రతినిధిగ భావించవలెను. | | |
| 66. ఏదేని సమపహరణము, లేక షరతు భంగము కారణముగ స్వాధీనమునకు వాది హక్కుదారైనప్పుడు, స్థిరాస్తి స్వాధీనము కొరకు. | పండ్రెండు సంవత్సరములు | సమపహరణము జరిగినప్పుడు లేక షరతు భంగము జరిగినపుడు. |
| 67. కౌలుదారు నుండి స్వాధీనమును తిరిగి పొందుటకై భూస్వామిచే. | పండ్రెండు సంవత్సరములు. | కౌలు అంతమైనప్పుడు. |

| దావా వివరములు | కాలపరిమితి అవధి | కాలావధి గమనము ప్రారంభమగు సమయము |
|---|---|---|

## భాగము 6 – చరాస్తికి సంబంధించిన దావాలు.

| | | |
|---|---|---|
| 68. పోగొట్టుకొనబడిన, లేక దొంగతనము వలన గాని నిజాయితీ లేకుండ దుర్వినియోగము లేక మార్పిడివలన గాని ఆర్జింపబడిన నిర్దిష్ట చరాస్తి కొరకు. | మూడు సంవత్సరములు | ఆస్తి స్వాధీనమునకు హక్కు కలిగిన వ్యక్తి, అది ఎవరి స్వాధీనములో నున్నదో మొట్టమొదటిసారిగ తెలుసుకొన్నప్పుడు. |
| 69. ఇతర నిర్దిష్ట చరాస్తి కొరకు. | మూడు సంవత్సరములు | ఆస్తి అక్రమముగ తీసికొనబడినప్పుడు. |
| 70. డిపాజిటు చేయబడిన, లేక కుదువ పెట్టబడిన చరాస్తిని డిపాజిటు-స్వీకర్త నుండి లేక కుదువదారు నుండి తిరిగి రాబట్టుకొనుటకు. | మూడు సంవత్సరములు | అడిగిన తరువాత నిరాకరించబడిన తేదీ. |
| 71. డిపాజిటు చేయబడి, లేక కుదువ పెట్టబడి ఆ తరువాత డిపాజిటు-స్వీకర్త నుండి లేక కుదువదారు నుండి విలువగల ప్రతిఫలమునకు కొనబడిన చరాస్తిని తిరిగి రాబట్టుకొనుటకు. | మూడు సంవత్సరములు | విక్రయమును గూర్చి వాదికి తెలియవచ్చినపుడు. |

## భాగము 7 – అపకృత్యమునకు సంబంధించిన దావాలు.

| | | |
|---|---|---|
| 72. ఈ చట్టము విస్తరించు రాజ్య క్షేత్రములలో తత్సమయమున అమలునందున్న ఏదేని అనుశాసనమునను సరించి జరిగినదని చెప్పబడిన కార్యమును గురించి లేక కార్యలోపమును గురించి నష్టపరిహారము కొరకు. | ఒక సంవత్సరము | ఆ కార్యము లేక కార్యలోపము జరిగినప్పుడు. |
| 73. అక్రమ కారావాసము గురించి నష్టపరిహారము కొరకు. | ఒక సంవత్సరము | కారావాసము అంతమైనప్పుడు |
| 74. విద్వేషపూరిత అభియోగమును గురించి నష్టపరిహారము కొరకు | ఒక సంవత్సరము | వాది దోషముక్తుడైనప్పుడు, లేక అభియోగము అన్యథా అంతమొందినపుడు. |
| 75. నిందాలేఖనము గురించి నష్టపరిహారము కొరకు. | ఒక సంవత్సరము | నిందాలేఖనము ప్రచురింపబడినప్పుడు. |

| దావా వివరములు | కాలపరిమితి అవధి | కాలావధి గమనము ప్రారంభమగు సమయమ్ము |
|---|---|---|
| 76. అపవాదును గురించి నష్టపరిహారము కొరకు. | ఒక సంవత్సరము | ఆ మాటలు అనబడినపుడు, లేక ఆ మాటలే చర్యాయోగ్య మైనవి కానిచో ఫిర్యాదుకు గురియైన ప్రత్యేక నష్టము వాటిల్లినప్పుడు. |
| 77. వాది యొక్క సేవకురాలిని, లేక పుత్రికను ప్రలోభపెట్టుట వలన వాటిల్లిన సేవా నష్టమును గురించి నష్టపరిహారము కొరకు. | ఒక సంవత్సరము | నష్టము వాటిల్లినప్పుడు. |
| 78. వాదితో చేసికొనిన కాంట్రాక్టును భంగము చేయుమని ఒక వ్యక్తిని ప్రేరేపించినందుకు నష్టపరిహారము కొరకు. | ఒక సంవత్సరము | భంగము చేసిన తేదీ. |
| 79. శాసన విరుద్ధమైన, క్రమరహిత మైన, లేక మితిమీరిన కరస్థ మును గురించి నష్టపరిహారము కొరకు. | ఒక సంవత్సరము | కరస్థపు తేదీ. |
| 80. శాసనిక ఆదేశిక క్రింద అక్ర మముగ చరాస్తిని అభిగ్రహణము చేసినందుకు నష్టపరిహారము కొరకు. | ఒక సంవత్సరము | అభిగ్రహణము చేసిన తేదీ. |
| 81. శాసనిక ప్రతినిధుల దావాల చట్టము 1855 (1855 లోని 12వది) క్రింద నిర్వాహకులు, వ్యవహారకులు, లేక ప్రతినిధులచే. | ఒక సంవత్సరము | హానికి గురియైన వ్యక్తి మరణించిన తేదీ. |
| 82. భారత ప్రాణాంతక దుర్ఘటనల చట్టము, 1855 (1855 లోని 13వది) క్రింద నిర్వాహకుల్కు, వ్యవహారకులు, లేక ప్రతినిధులచే | రెండు సంవత్సరములు | చంపబడిన వ్యక్తి మరణించిన తేదీ. |
| 83. శాసనిక ప్రతినిధుల దావాల చట్టము, 1855 (1855 లోని 12వది) క్రింద నిర్వాహకుడు, వ్యవహారకుడు, లేక ఎవరేని ఇతర ప్రతినిధిపై. | రెండు సంవత్సరములు | ఫిర్యాదుకు గురియైన దోషము జరిగినప్పుడు. |
| 84. ఆస్తిని నిర్దిష్ట ప్రయోజనములకు వినియోగించుటకు హక్కు కలిగి, దానిని ఇతర ప్రయోజనములకు దురుపయోగము చేయు వ్యక్తిపై. | రెండు సంవత్సరములు | దురుపయోగము ద్వారా హాని పొందిన వ్యక్తికి దానిని గూర్చి మొదటిసారిగా తెలియ వచ్చినప్పుడు. |

| దావా వివరములు | కాలపరిమితి అవధి | కాలావధి గమనము ప్రారంభమగు సమయము |
|---|---|---|
| 85. దారికిగాని జలమార్గమునకు గాని ఆటంకము కలిగించినందుకు నష్ట పరిహారము కొరకు. | మూడు సంవత్సరములు | ఆటంకము కలిగించిన తేదీ. |
| 86. జలమార్గమును మళ్లించినందుకు నష్టపరిహారము కొరకు. | మూడు సంవత్సరములు | మళ్లించిన తేదీ. |
| 87. స్థిరాస్తిపై అక్రమ ప్రవేశము చేసినందుకు నష్టపరిహారము కొరకు. | మూడు సంవత్సరములు | అక్రమ ప్రవేశము చేసిన తేదీ. |
| 88. కాపీరైటును, లేక ఏదేని యితర అనన్య విశేషాధికారమును అతిక్రమించినందుకు నష్టపరిహారము కొరకు. | మూడు సంవత్సరములు | అతిక్రమణము జరిగిన తేదీ. |
| 89. చెరుపును అవరోధించుటకు | మూడు సంవత్సరములు | చెరుపు ప్రారంభమైనప్పుడు. |
| 90. అక్రమముగా పొందిన వ్యాదేశము వలన కలిగిన హానికి నష్టపరిహారము కొరకు. | మూడు సంవత్సరములు | వ్యాదేశము అంతమొందినపుడు |
| 91. (ఏ) పోగొట్టుకొనబడిన, లేక దొంగతనము వలన గాని నిజాయితీ లేకుండ దుర్వినియోగము లేక మార్పిడివలన గాని ఆర్జింపబడిన ఏదేని నిర్దిష్ట చరాస్తిని అక్రమముగా తీసుకొనినందుకు లేక నిరోధించి ఉంచినందుకు నష్టపరిహారము కొరకు. | మూడు సంవత్సరములు | ఆస్తి స్వాధీనమునకు హక్కు కలిగిన వ్యక్తి అది ఎవరి స్వాధీనములోనున్నదో మొట్ట మొదటిసారిగా తెలుసుకొన్నప్పుడు. |
| (బి) ఏదేని ఇతర నిర్దిష్ట చరాస్తిని అక్రమముగా తీసికొనినందుకు లేక హానికి గురి చేసినందుకు లేక అక్రమముగా నిరోధించి ఉంచినందుకు నష్టపరిహారము కొరకు. | మూడు సంవత్సరములు | ఆస్తి అక్రమముగా తీసికొనబడినప్పుడు లేక హానికి గురియైనపుడు లేక నిరోధించి వుంచిన వ్యక్తి స్వాధీనములో ఉండుట శాసనవిరుద్ధమైనప్పుడు. |

<u>భాగము 8 — ట్రస్టులకు, ట్రస్టు ఆస్తికి సంబంధించిన దావాలు.</u>

| | | |
|---|---|---|
| 92. ట్రస్టులో హస్తాంతరణ చేయబడి లేక వీలునామా ద్వారా ఈయబడి అటు తరువాత ట్రస్టీచే విలువగల ప్రతిఫలమునకు అంతరణ చేయబడిన స్థిరాస్తి యొక్క స్వాధీనమును పొందుటకు. | పండ్రెండు సంవత్సరములు | అంతరణ చేయబడినదని వాదికి తెలియవచ్చినపుడు. |

| దావా వివరములు | కాలపరిమితి అవధి | కాలావధి గమనము ప్రారంభమగు సమయము |
|---|---|---|
| 93. ట్రస్టులో హస్తాంతరణ చేయబడి లేక వేలునామా ద్వారా ఈయబడి అటు తరువాత ట్రస్టీచే విలువగల ప్రతిఫలమునకు అంతరణ చేయబడిన చరాస్తి యొక్క స్వాధీనమును పొందుటకు. | మూడు సంవత్సరములు | అంతరణ చేయబడినదని వాదికి తెలియవచ్చినపుడు. |
| 94. హిందూ, ముస్లిము, లేక బౌద్ధ మతమునకు చెందిన దేవాదాయము లేదా ధర్మాదాయములో చేరియున్న స్థిరాస్తి దాని మేనేజరుచే విలువగల ప్రతిఫలమునకు అంతరణ చేయబడినపుడు, ఆ అంతరణను త్రోసిపుచ్చుటకు. | పండ్రెండు సంవత్సరములు | అంతరణ చేయబడినదని వాదికి తెలియవచ్చినపుడు. |
| 95. హిందూ, ముస్లిము, లేక బౌద్ధ మతమునకు చెందిన దేవాదాయము లేదా ధర్మాదాయములో చేరియున్న చరాస్తి దాని మేనేజరుచే విలువగల ప్రతిఫలమునకు అంతరణ చేయబడినపుడు, ఆ అంతరణను త్రోసిపుచ్చుటకు. | మూడు సంవత్సరములు | అంతరణ చేయబడినదని వాదికి తెలియవచ్చినపుడు. |
| 96. హిందూ, ముస్లిము, లేక బౌద్ధ మతమునకు చెందిన దేవాదాయము లేదా ధర్మాదాయములో చేరియున్న చరాస్తి లేదా స్థిరాస్తి పూర్వపు మేనేజరుచే విలువగల ప్రతిఫలమునకు అంతరణ చేయబడగా దాని స్వాధీనమును పొందుటకు ప్రస్తుత మేనేజరుచే. | పండ్రెండు సంవత్సరములు | అంతరణ కర్త యొక్క మరణము, రాజీనామా లేదా తొలగింపు జరిగిన తేదీ లేక ఆ దేవాదాయము లేదా ధర్మాదాయమునకు మేనేజరుగా వాది నియమింపబడిన తేదీ-ఈ రెంటిలో ఏ తేదీ తరువాతిదో ఆ తేదీ. |

భాగము - 9 వివిధ విషయములకు సంబంధించిన దావాలు.

| | | |
|---|---|---|
| 97. పూర్వక్రయపు హక్కు శాసనముపై ఆధారపడినదైనను, సాధారణ వాడుకపై ఆధారపడినదైనను, ప్రత్యేక కాంట్రాక్టుపై ఆధారపడియున్నదైనను, ఆ హక్కును అమలు చేయించుటకు. | ఒక సంవత్సరము | ఆక్షేపమునకు (సవాలుకు) గురియైన విక్రయము క్రింద విక్రయింపబడిన ఆస్తినంతను గాని, అందు కొంతభాగమును గాని కొనుగోలుదారు ప్రత్యక్షముగా స్వాధీనపరచుకొనినప్పుడు, లేక ఆ ఆస్తినంతను గాని అందు కొంత భాగమును గాని ప్రత్యక్షముగా స్వాధీనపరచుకొనుటకు అనువు కానిదిగా ఆ విక్రయ విషయ-వస్తువు వున్నయెడల విక్రయ పత్రము రిజిస్టరయినప్పుడు. |

| | దావా వివరములు | కాలపరిమితి అవధి | కాలావధి గమనము ప్రారంభమగు సమయము |
|---|---|---|---|
| 98. | సివిలు ప్రక్రియా స్మృతి, 1908 (1908 లోని 5వది) యొక్క 21వ ఉత్తరువు లోని 63వ లేక 103వ నియమము క్రింద గాని, ప్రెసిడెన్సీ లఘు వ్యాజ్య న్యాయస్థానముల చట్టము, 1882 (1882 లోని 15వది) యొక్క 28వ పరిచ్ఛేదము క్రింద గాని ఒక వ్యక్తిపై అతనికి విరుద్ధముగా ఉత్తరువు చేయబడినపుడు, అతడు ఆ ఉత్తరువులో చేరియున్న ఆస్తి విషయమున తాను క్లెయిము చేయు హక్కును స్థాపించుకొనుటకు- ఆ వ్యక్తిచే. | ఒక సంవత్సరము | అంతిమ ఉత్తరువు తేదీ. |
| 99. | సివిలు, లేక రెవిన్యూ న్యాయస్థానము జరిపిన విక్రయమును గాని, ప్రభుత్వ రెవెన్యూ బకాయిల విషయమున లేదా అట్టి బకాయిల వలె వసూలు చేయదగిన ఏదేని అధ్యర్థన విషయమున జరిగిన విక్రయమునుగాని తోసిపుచ్చుటకు | ఒక సంవత్సరము | ఆ విక్రయము ఖాయపరచబడినపుడు, లేక అన్యథా, అట్టి దావా తేబడనియెడల, ఆ విక్రయము అంతిమము, నిశ్చాయకము అగునపుడు. |
| 100. | దావాకానట్టి ఏదేని చర్యలో సివిలు న్యాయస్థానము చేసిన ఏదేని నిర్ణయమును, లేక ఉత్తరువును గాని, ప్రభుత్వ అధికారి తన అధికార హోదాలో చేసిన ఏదేని కార్యమును, లేక ఉత్తరువును గాని, మార్చుటకు లేదా తోసిపుచ్చుటకు. | ఒక సంవత్సరము | సందర్భానుసారముగా న్యాయస్థానపు అంతిమ నిర్ణయము, లేక ఉత్తరువు యొక్క తేదీ లేదా అధికారిచేసిన కార్యము, లేక ఉత్తరువు యొక్క తేదీ. |
| 101. | విదేశీ తీర్పుతో సహా, ఒక తీర్పుపైన లేదా ఒక ముచ్చిలికాపైన. | మూడు సంవత్సరములు | తీర్పు, లేక ముచ్చిలికా యొక్క తేదీ. |
| 102. | వాది ఉన్మత్తుడుగా ఉన్నపుడు హస్తాంతరణ చేసిన ఆస్తి కొరకు | మూడు సంవత్సరములు | వాది స్వస్థచిత్తుడై హస్తాంతరణ జరిగినదని ఎరిగినపుడు. |
| 103. | ట్రస్టు భంగము వలన కలిగిన నష్టమును మృతుడైన ట్రస్టీ యొక్క సాధారణ సంపద నుండి ఇప్పించుటకు. | మూడు సంవత్సరములు | ట్రస్టీ మరణించిన తేదీ, లేక అప్పుడు నష్టము కలగనిచో, నష్టము కలిగిన తేదీ. |
| 104. | నియత కాలికముగా ఆవర్తించు హక్కును నిరూపించుటకు. | మూడు సంవత్సరములు | ఆ హక్కు యొక్క అనుభవము మొదటిసారిగా వాదికి నిరాకరింపబడినపుడు. |

| దావా వివరములు | కాలపరిమితి అవధి | కాలావధి గమనము ప్రారంభమగు సమయము |
|---|---|---|
| 105. భరణ–పోషణ బకాయిల కొరకు, హిందువుచే. | మూడు సంవత్సరములు | బకాయిలను చెల్లించవలసి వచ్చినపుడు. |
| 106. నిర్వాహకునిపై గాని, వ్యవహార కునిపై గాని సంపదను పంచి పెట్టుటకు శాసనము ద్వారా కర్తవ్యము మోపబడిన ఎవరేని ఇతర వ్యక్తిపై గాని మరణశాసన కర్తచే వీలునామా ద్వారా ఈయ బడిన అనురిక్థము కొరకు గాని, అవశిష్టములో వాటా కొరకు గాని మరణ శాసన రహిత మృతుని ఆస్తిలో పంచిపెట్టదగిన వాటా కొరకు. | పండ్రెండు సంవత్సరములు | అనురిక్థము, లేక వాటా చెల్లింపవలసినదీ, లేక ఇచ్చి వేయవలసినది అయినపుడు. |
| 107. వంశపారంపర్య పదవి స్వాధీనము కొరకు. <br><br> <u>విశదీకరణము</u>:– వంశపారంపర్య పదవికి సంబంధించిన ఆస్తులు మామూలుగా పొందబడినపుడు లేక (ఆస్తులేవీ లేనిచో) అందుకు సంబంధించిన కర్తవ్యములు మామూలుగా నిర్వర్తింపబడినపుడు ఆ వంశపారంపర్య పదవి స్వాధీనము చేకూరును. | పండ్రెండు సంవత్సరములు | వాదికి ప్రతికూలముగా ప్రతివాది ఆ పదవిని స్వాధీనము చేసికొన్నపుడు. |
| 108. ఒక హిందూ, లేక ముస్లిము స్త్రీ భూమిని అన్యాక్రాంతము చేయగా ఆ అన్యాక్రాంతము ఆమె జీవిత కాలము వరకే లేక ఆమె పునర్వివాహమువరకే తప్ప ప్రభావ శూన్యమగునని దావాలో ప్రఖ్యా పించుటకై, ఆ దావా వేసిన తేదీన ఆమె మరణించియుండినచో ఆ భూమి స్వాధీనమునకు హక్కు దారైయుండెడి హిందువుచే, లేక ముస్లిముచే ఆమె జీవిత కాలము లోనే తేబడిన దావా. | పండ్రెండు సంవత్సరములు | అన్యాక్రాంతము చేయబడిన తేదీ. |
| 109. మితాక్షర శాసనము వర్తించెడు హిందువుచే, తన తండ్రి చేసిన పైతృకమైన ఆస్తి యొక్క అన్యా క్రాంతమును త్రోసిపుచ్చుటకు. | పండ్రెండు సంవత్సరములు | అన్యాక్రాంతదారు ఆ ఆస్తిని స్వాధీనము చేసికొన్నపుడు. |

| దావా వివరములు | కాలపరిమితి అవధి | కాలావధి గమనము ప్రారంభమగు సమయము |
|---|---|---|
| 110. ఉమ్మడి కుటుంబపు-ఆస్తి నుండి అపవర్జింపబడిన వ్యక్తిచే, అందలి తన వాటా హక్కును అమలు చేయించుటకు. | పండ్రెండు సంవత్సరములు | అపవర్జింపబడినట్లు వాదికి తెలియవచ్చినపుడు. |
| 111. ఏదేని పబ్లికు వీధి, లేక రోడ్డు, లేక అందలి ఏదేని భాగము యొక్క స్వాధీనమును కోల్పోయిన, లేక వదలివేసిన ఏదేని స్థానిక ప్రాధికారసంస్థచే లేక దాని తరఫున, ఆ పబ్లికు వీధి, లేక రోడ్డు లేక అందలి ఏదేని భాగము యొక్క స్వాధీనము కొరకు, | ముప్పది సంవత్సరములు | స్వాధీనము కోల్పోయిన లేక వదలివేసిన తేదీ. |
| 112. (ఆరంభిక అధికారిత వినియోగించు సర్వోన్నత న్యాయస్థాన సమక్షమున దావా మినహా) కేంద్ర ప్రభుత్వముచే లేక దాని తరఫున, లేదా జమ్మూ-కాశ్మీరు రాజ్యముతో సహా, ఏదేని రాజ్య ప్రభుత్వముచే లేక దాని తరఫున, ఏదేని దావా, | ముప్పది సంవత్సరములు | ప్రయివేటు వ్యక్తిచే తేబడు అదే మాదిరి దావాకు ఈ చట్టము క్రింద కాలపరిమితి అవధియొక్క గమనము ప్రారంభమైనపుడు. |

<u>భాగము - 10 విహిత కాలపరిమితి ఏదియు లేని దావాలు.</u>

| | | |
|---|---|---|
| 113. ఈ అనుసూచిలో అన్యత్రా కాల పరిమితి అవధి ఏదియు ఏర్పాటు చేయబడని ఏదేని దావా. | మూడు సంవత్సరములు | దావావేయు హక్కు ప్రాప్తించినపుడు. |

<u>రెండవ విభాగము - అపీళ్లు.</u>

| అపీలు వివరములు | కాలపరిమితి అవధి | కాలావధి గమనము ప్రారంభమగు సమయము. |
|---|---|---|
| 114. దోషముక్తి ఉత్తరువు నుండి అపీలు:- | | |
| (ఏ) క్రిమినలు ప్రక్రియా స్మృతి 1898 (1898 లోని 5వది) యొక్క 417వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1), లేక ఉపపరిచ్ఛేదము (2) క్రింది ఉత్తరువు. | తొంబది దినములు | అపీలుకు గురియైన ఉత్తరువు తేదీ. |

| అపీలు వివరములు | కాలపరిమితి అవధి | కాలావధి గమనము ప్రారంభమగు సమయము |
|---|---|---|
| (బి) సదరు స్మృతి యొక్క 417వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదపు (3) క్రింది ఉత్తరువు. | ముప్పది దినములు | ప్రత్యేక అనుజ్ఞ మంజూరైన తేదీ. |
| 115. క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1898 (1898 లోని 5వది) క్రింద,- | | |
| (ఏ) సెషన్సు న్యాయస్థానముచే విధింపబడిన లేక ఉన్నత న్యాయస్థానముచే తన ఆరంభిక క్రిమినలు అధికారితా వినియోగములో చేసిన మరణ దండనోత్తరువు నుండి | ముప్పది దినములు | దండనోత్తరువు తేదీ. |
| (బీ) ఏదేని ఇతర దండనోత్తరువు నుండి లేక దోషముక్తి ఉత్తరువు కానట్టి ఏదేని ఉత్తరువునుండి- | | |
| (i) ఉన్నత న్యాయస్థానమునకు | అరువది దినములు | దండనోత్తరువు, లేక ఉత్తరువు తేదీ. |
| (ii) ఏదేని ఇతర న్యాయస్థానమునకు. | ముప్పది దినములు | దండనోత్తరువు, లేక ఉత్తరువు తేదీ. |
| 116. సివిలు ప్రక్రియా స్మృతి, 1908 (1908 లోని 5వది) క్రింద,- | | |
| (ఏ) ఏ డిక్రీ, లేక ఉత్తరువు నుండి యైనను ఉన్నత న్యాయస్థానమునకు. | తొంబది దినములు | డిక్రీ, లేక ఉత్తరువు తేదీ. |
| (బీ) ఏ డిక్రీ, లేక ఉత్తరువు నుండియైనను ఏదేని ఇతర న్యాయస్థానమునకు. | ముప్పది దినములు | డిక్రీ, లేక ఉత్తరువు తేదీ. |
| 117. ఏదేని ఉన్నత న్యాయస్థానము యొక్క డిక్రీ, లేక ఉత్తరువు నుండి అదే న్యాయస్థానమునకు. | ముప్పది దినములు | డిక్రీ, లేక ఉత్తరువు తేదీ. |

<u>మూడవ విభాగము – దరఖాస్తులు.</u>

| దరఖాస్తు వివరములు | కాలపరిమితి అవధి | కాలావధి గమనము ప్రారంభమగు సమయము |
|---|---|---|
| భాగము I – నిర్దిష్ట కేసులలో దరఖాస్తులు. | | |
| 118. సంక్షిప్త ప్రక్రియ క్రింది దావాలో హాజరగుటకు ప్రతివాదము చేయుటకు అనుజ్ఞ కొరకు. | పది దినములు | సమను తామీలు అయినపుడు. |

| దరఖాస్తు వివరములు | కాలపరిమితి అవధి | కాలావధి గమనము ప్రారంభమగు సమయము. |
|---|---|---|
| 119. మధ్యవర్తిత్వ చట్టము, 1940 (1940 లోని 10వది) క్రింద,- | | |
| (ఏ) న్యాయస్థానములో అధినిర్ణయమును ఫైలుచేయుటకు. | ముప్పది దినములు | అధినిర్ణయము జరిగినదని నోటీసు తామీలు అయిన తేదీ. |
| (బీ) అధినిర్ణయమును త్రోసిపుచ్చుటకు, లేక పున: పర్యాలోచన కొరకు త్రిప్పి పంపుటకు. | ముప్పది దినములు | అధినిర్ణయము ఫైలు వేయబడినదని నోటీసు తామీలు అయిన తేదీ. |
| 120. సివిలు ప్రక్రియా స్మృతి, 1908 (1908 లోని 5వది) క్రింద మరణించిన వాది, లేక అపీలుదారు యొక్క లేదా మరణించిన ప్రతివాది, లేక ప్రత్యర్థి యొక్క శాసనిక ప్రతినిధిని పక్షకారుగా చేయుటకు. | తొంబది దినములు | సందర్భానుసారముగా వాది, అపీలుదారు, ప్రతివాది, లేక ప్రత్యర్థి మరణించిన తేదీ. |
| 121. సదరు సివిలు ప్రక్రియా స్మృతి క్రింద సమసిపోవుటను త్రోసిపుచ్చు ఉత్తరువు కొరకు. | అరువది దినములు | సమసిపోవు తేదీ. |
| 122. హాజరు కాకుండుటవలన లేక కేసు నడుపనందున, లేక ఆదేశికను తామీలు చేయుటకు ఖర్చులను చెల్లించనందున లేక ఖర్చులకు ప్రతిభూతి నొసగనందున కొట్టి వేయబడిన దావాను, అపీలును, లేక పునర్విలోకనమునకైనను, పునరీక్షణమునకైనను, పెట్టుకొనిన దరఖాస్తును పునరుద్ధరించుటకు. | ముప్పది దినములు | కొట్టివేసిన తేదీ. |
| 123. ఏకపక్షముగా ఈయబడిన డిక్రీని త్రోసిపుచ్చుటకు లేక ఏకపక్షముగా డిక్రీ కాబడిన లేక ఆకర్ణింపబడిన అపీలును పునరాకర్ణించుటకు. | ముప్పది దినములు | డిక్రీ తేదీ, లేక సమను ద్వాని నోటీసు గాని తగురీతిగా తామీలు జరగనియెడల దరఖాస్తుదారు డిక్రీని గూర్చి ఎరిగినపుడు. |
| <u>విశదీకరణము</u>:- ఈ అనుచ్ఛేదము నిమిత్తము సివిలు ప్రక్రియా స్మృతి, 1908 (1908 లోని 5వది, యొక్క 5వ ఉత్తరువులోని 20వ నియమము క్రింద ప్రత్యామ్నాయ తామీలును తగిన తామీలుగా భావించరాదు. | | |

| దరఖాస్తు వివరములు | కాలపరిమితి అవధి | కాలావధి గమనము ప్రారంభమగు సమయము |
|---|---|---|
| 124. సర్వోన్నత న్యాయస్థానము కానట్టి న్యాయస్థానముచే తీర్పు యొక్క పునర్విలోకనము కొరకు. | ముప్పది దినములు | డిక్రీ, లేక ఉత్తరువు తేదీ. |
| 125. డిక్రీ యొక్క సర్దుబాటు, లేక తీరుదలను రికార్డులో వ్రాసి యుంచుటకు. | ముప్పది దినములు | చెల్లింపు, లేక సర్దుబాటు చేయబడినపుడు. |
| 126. డిక్రీ మొత్తమును కిస్తులవారీగా చెల్లించుట కొరకు. | ముప్పది దినములు | డిక్రీ తేదీ. |
| 127. డిక్రీని అమలుపరచుటలో జరిగిన విక్రయమును త్రోసిపుచ్చుటకు ఇందు నిర్ణీత-ఋణస్థుడు పెట్టుకొనిన అట్టి ఏదేని దరఖాస్తు చేరియుండును. | ముప్పది దినములు | విక్రయపు తేదీ. |
| 128. స్థిరాస్తి స్వాధీనము నుండి తొలగింపబడి డిక్రీదారు యొక్క లేదా డిక్రీని అమలుపరచుటలో జరిగిన విక్రయములోని కొనుగోలుదారు యొక్క హక్కును గురించి వివాదము చేయుచున్న వానిచే, స్వాధీనము కొరకు. | ముప్పది దినములు | స్వాధీనము నుండి తొలగింపబడిన తేదీ. |
| 129. డిక్రీ అయిన, లేక డిక్రీని అమలు పరచుటలో విక్రయింపబడిన స్థిరాస్తి స్వాధీనము అప్పగించుటకు గల ప్రతిఘటనను లేక ఆటంకమును తొలగించి స్వాధీనపరచుట కొరకు. | ముప్పది దినములు | ప్రతిఘటన లేక ఆటంకము జరిగిన తేదీ. |
| 130. నిర్ధనుడుగా అపీలు చేసికొనుటకై అనుజ్ఞ కొరకు. | | |
| (ఏ) ఉన్నత న్యాయస్థానమునకు | అరువది దినములు | అపీలుకు గురియైన డిక్రీ తేదీ. |
| (బీ) ఏదేని యితర న్యాయ స్థానమునకు; | ముప్పది దినములు | అపీలుకు గురియైన డిక్రీ తేదీ. |
| 131. సివిలు ప్రక్రియా స్మృతి, 1908 (1908 లోని 5వది) క్రిమినలు ప్రక్రియా స్మృతి 1898 (1898 లోని 5వది) క్రింద ఏదేని న్యాయస్థానమునకు గల పునరీక్షణాధికారముల వినియోగము కొరకు ఆ న్యాయ స్థానమునకు. | తొంబది దినములు | పునరీక్షణ జరుప కోరబడిన డిక్రీ, లేక ఉత్తరువు, లేక దండనోత్తరువు తేదీ. |

| దరఖాస్తు వివరములు | కాలపరిమితి అవధి | కాలావధి గమనము ప్రారంభమగు సమయము |
|---|---|---|
| 132. సంవిధానము యొక్క 132వ అనుచ్ఛేదములోని ఖండము (1) క్రింద గాని 133వ అనుచ్ఛేదము క్రింద గాని 134వ అనుచ్ఛేదము లోని ఖండము (1) ఉపఖండము (సీ) క్రిందగాని తత్సమయమున అమలునందున్న ఏదేని యితర శాసనము క్రిందగాని, సర్వోన్నత న్యాయస్థానమునకు అపీలు చేసి కొనుటకు తగినదను ధ్రువపత్రము ఈయవలసినదిగా ఉన్నత న్యాయ స్థానమునకు. | అరువది దినములు | డిక్రీ, ఉత్తరువు, లేక దండ నోత్తరువు తేదీ. |
| 133. అపీలు చేసికొనుటకుగాను ప్రత్యేక అనుజ్ఞ కొరకు సర్వోన్నత న్యాయస్థానమునకు,– | | |
| (ఏ) మరణశిక్ష ప్రసక్తిగల కేసులో | అరువది దినములు | తీర్పు, అంతిమ ఉత్తరువు, లేక దండనోత్తరువు యొక్క తేదీ, |
| (బీ) అపీలు చేసుకొనుటకు అనుజ్ఞను ఉన్నత న్యాయ స్థానము నిరాకరించిన కేసులో | అరువది దినములు | నిరాకరణోత్తరువు తేదీ. |
| (సీ) ఏదేని యితర కేసులో | తొంబది దినములు | తీర్పు, లేక ఉత్తరువు తేదీ. |
| 134. డిక్రీ అమలుపరుచుటలో జరిగిన విక్రయమునందు స్థిరాస్తి కొనుగోలుదారుచే స్వాధీనమును అప్పగించుటకొరకు. | ఒక సంవత్సరము | విక్రయము సంపూర్ణమైనపుడు. |
| 135. ఆజ్ఞాపక వ్యాదేశమును మంజూరు చేయు డిక్రీని అమలుపరచుట కొరకు | మూడు సంవత్సరములు | డిక్రీ తేదీ, లేక నిర్వర్తనకు తేదీ నియతము చేసినచో, ఆ తేదీ. |

| దరఖాస్తు వివరములు | కాలపరిమితి అవధి | కాలావధి గమనము ప్రారంభమగు సమయము |
|---|---|---|
| 136. ఆజ్ఞాపక వ్యాదేశమును మంజూరు చేయు డిక్రీకానట్టి ఏదేని డిక్రీని లేక ఏదేని సివిలు న్యాయస్థానపు ఉత్తరువును అమలుపరచుటకు. | పండ్రెండు సంవత్సరములు | డిక్రీ, లేక ఉత్తరువు అమలు పరచవలసినదైన యెడల, లేక డిక్రీ గాని ఏదేని తదుపరి ఉత్తరువు గాని, ఒకానొక తేదీనన్నైనను ఆవర్తించు అవధులలోనైనను డబ్బును చెల్లించవలెనని లేదా ఏదేని ఆస్తిని అప్పగించవలెనని ఆదేశించినయెడల ఏ చెల్లింపు, లేక అప్పగింత విషయమున అమలు జరుపవలెనని కోరబడినదో ఆ చెల్లింపు లేక అప్పగింతలో వ్యతిక్రమణము జరిగినపుడు:<br><br>అయితే శాశ్వత వ్యాదేశమును మంజూరు చేసిన డిక్రీని అమలుపరచుట కొరకుచేయు దరఖాస్తు ఎట్టి కాలపరిమితి అవధికిలోనైయుండదు. |

## భాగము 2 – ఇతర దరఖాస్తులు.

| దరఖాస్తు వివరములు | కాలపరిమితి అవధి | కాలావధి గమనము ప్రారంభమగు సమయము |
|---|---|---|
| 137. ఈ విభాగములో అన్యత్రా కాలపరిమితి అవధి ఏదియు ఏర్పాటు చేయబడని ఏదేని యితర దరఖాస్తు | మూడు సంవత్సరములు | దరఖాస్తు చేయు హక్కు ప్రాప్తించినపుడు. |

వి. యస్. రమాదేవి,
కార్యదర్శి, భారత ప్రభుత్వము.

PRINTED AND PUBLISHED BY THE COMMISSIONER OF PRINTING GOVERNMNET OF ANDHRA PRADESH AT THE GOVERNMENT SECRETARIAT PRESS, MINT COMPOUND, HYDERABAD.